# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 28, జనవరి 2025 | 16 పేజీలు


## విద్యాబోధనలో మనసంస్కృతి సాంప్రదాయాలు ఉండాలి



16లో.. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి

606 గ్రామాల్లో మాత్రమే రైతు భరోసా విడుదలని ప్రభుత్వ ప్రకటన

గ్రామాల జాబితా ప్రకటించకపోవడంతో రైతుల్లో గందరగోళం

బ్యాంకుల చుట్టూ చెక్కర్లు కొడుతున్న రైతులు

సైలెంట్ మోడ్ లో అధికారులు



# రైతు భరోసా అంతా గందరగోళం

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త : గత సంవత్సర కాలంగా రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న జిల్లా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో మారు జలక్ ఇచ్చింది.. గత రెండు సీజన్లు మొండి చేయి చూపించిన ప్రభుత్వం యాసంగి పంటకు కచ్చితంగా ఇస్తామని అది కూడా భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని అందులో మొదటి ప్రాధాన్యత రైతు భరోసాను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వం ఇచ్చిన 10000 కాకుండా మేము 15000 ఇస్తామని కథ ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మాట మార్చి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉందని గత ప్రభుత్వాన్ని ఇచ్చిన పదవేలకు మరో రెండు వేలు కలిపి 12000 ఇస్తామని అందులో మొదటి విడతగా 6000 ఇస్తామని రాష్ట్ర రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి మంత్రులంతా హామీ ఇచ్చారు..

2 లో..

2 లో..



# సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదం.. అధికారులపై వేటు..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో: శ్రీకాళేశ్వరముక్తీశ్వర దేవాలయంలో సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదంలో మీడియా ప్రసారం చేసిన కథనాలపై తెలంగాణ దేవాదాయశాఖ స్పందించింది. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానం ఈవో మారుతిపై బదిలీ వేటు పడింది. ఆలయ ఈవోను కరీంనగర్ జిల్లా మానకొండూర్ గుట్టుదుద్దనపల్లి శ్రీఆంజనేయస్వామి ఆలయానికి దేవాదాయశాఖ అధికారులు బదిలీ చేశారు. మారుతి స్థానంలో కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయానికి గతంలో ఈవోగా పనిచేసిన కొడవటంచ లక్ష్మీనరసింహ దేవస్థానానికి బదిలీ అయిన గ్రేడ్1 అధికారి ఎస్.మహేశ్‌కు మళ్లీ బాధ్యతలు అప్పగించారు.

2లో..



# బూత్ బంగ్లాలా ఉన్న శ్రీ సత్యసాయి హాస్పిటల్

మరుగుదొడ్ల ప్రక్కనే బెడ్లు

అర్హతలేని కాంపౌండర్‌లు, సిస్టర్‌లు

వచ్చిన పేషంట్‌లు రేకుల షెడ్డు కిందనే కూర్చోవడం

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

మహబూబాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక శ్రీ సత్యసాయి హాస్పిటల్ బూత్‌బంగ్లాను తలపిస్తుంది. ఆసుపత్రి అపరిశుభ్రంగా ఉండడమే కాకుండా మరుగుదొడ్ల ప్రక్కనే పేషంట్‌ల బెడ్లు ఉండడంతో వచ్చిన రోగులకు దుర్వాసన తట్టుకోలేక జబ్బు ముదురుతుందని పేషంట్‌లు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో పనిచేసే కాంపౌండర్‌లు, సిస్టర్లకు అర్హత లేకపోవడంతో పాటు ఎలాంటి ట్రైనింగ్ లేదు. ఆసుపత్రి లోపల బెడ్లు ఒకదానికి ఒకటి ఆనుకొని ఉండడంతో ఒకరి గాలి ఒకరు పీల్చుకోవడం వలన ఒకరి జబ్బు ఒకరికి వచ్చే అవకాశం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రికి వెంటిలేషన్ లేకపోవడంతో అందులో గాలి అందులోనె ఉండడంతో పేషంట్‌లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# ఎల్కతుర్తిలో విషాదం

గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మహిళ మృతి

20ఏళ్ల క్రితం ఇదే తరహా ప్రమాదంలో భర్త సైతం మృతి

రోడ్డు మలుపు ఉండడంతోనే ప్రమాదం



# రైతు భరోసా అంతా గందరగోళం

మొదటిపేజీ తరువాయి

జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం...

జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలు జిల్లాల్లో రాష్ట్ర మంత్రులు కూడా అట్టహాసంగా ప్రకటించారు. ప్రధానంగా రైతు భరోసా జనవరి 26 సెలవు దినం కావడంతో 27 నుండి రైతుల ఖాతాల్లో జమ అవుతుందని జనవరి 26న జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించారు. అయితే 27 సోమవారం జిల్లా వ్యాప్తంగా రైతులు తమ ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు ఎప్పుడు క్రెడిట్ అవుతాయోనని ఎదురు చూశారు గతంలో లాగా ముందుగా ఒక ఎకరం వరకే డబ్బులు పడతాయని రైతులంతా అనుకున్నారు... సోమవారం అంత ప్రతి గ్రామంలోని రైతులు బ్యాంకుల చుట్టూ చక్కర్లు కొడుతూ బ్యాంకు అధికారులను తమ ఖాతాల్లో డబ్బులు ఎందుకు పడలేదని వాగ్వాదం వాగ్వాదం జరిగినట్లు తెలుస్తుంది కానీ రాత్రి వరకు కూడా జిల్లా వ్యాప్తంగా కొంతమందికే రైతు భరోసా డబ్బులు పడ్డట్లు తెలవడంతో అనేకమంది రైతులు నిరాశతో వెనుదిరిగారు.

**577 మండలాల్లోని 4,41, 911 మంది రైతుల ఖాతాల్లో మాత్రమే జమ...**

రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న రైతులకు ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. రైతు భరోసా డబ్బులు జమపై సోమవారం సాయంత్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. తొలి విడతలో మండలానికొక గ్రామంలో మాత్రమే రైతు భరోసా సొమ్ము విడుదల చేశామని సోమవారం 4,41,911 మంది రైతుల ఖాతాల్లో మాత్రమే జమ అయ్యాయని 577 మండలాల్లోని 9,48, 333 ఎకరాలకు గాను రూ.563 కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు తెలిపారు.

**వరంగల్ జిల్లాలో 1,54, 405 రైతులు...**

వరంగల్ జిల్లాలో గత ప్రభుత్వం 1,54 ,405 మంది రైతులకు రైతుబంధు ఇచ్చినట్లు అధికారులు చెప్తున్నారు. అయితే సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించిన వివరాల్లో 577 మండలాల్లో ఒక గ్రామానికి మాత్రమే రైతు భరోసా విడుదల చేసినట్లు చెప్పారు కానీ ఏ ఏ గ్రామాలు ఏ ఏ రైతులనే జాబితా ప్రకటించకపోవడంతో రైతుల్లో గందరగోళం ఏర్పడింది..

**సైలెంట్ మోడ్ లో వ్యవసాయ, బ్యాంక్ అధికారులు**

సోమవారం అంతా జిల్లా వ్యాప్తంగా రైతులు చాలా గందరగోళానికి గురయ్యారు... రైతు భరోసా ఎవరికి పడుతున్నాయో ఎవరికి పడతలేవు వివరాలు తెలియకపోవడంతో రైతులు వ్యవసాయ అధికారులకు మరియు బ్యాంకు అధికారుల చుట్టూ తిరిగితే వారు ఎవరు సరైన వివరణ ఇవ్వలేకపోయారు ఫోన్లో అనుకుందామంటే దాదాపు అందరూ సైలెంట్ మూడ్ లోకి వెళ్లిపోయారు..

## తల్లితండ్రుల ఆశయాలకు ప్రతిరూపం ఏకశిలా విద్యాసంస్థలు

వివేకవంతమైన విద్యార్థులే దేశానికి బలం ..బలగం

మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ, ఏకశిలా చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి

ఘనంగా ఏకశిలా పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు

**హన్మకొండ బ్యూరో, (ప్రభాత వార్త)**

తల్లిదండ్రుల ఆశయాలకు ప్రతిరూపం ఏకశిలా విద్యాసంస్థలని వివేకవంతమైన విద్యార్థులే దేశానికి బలం బలగం అని మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ, ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి లు అన్నారు. ఏకశిలా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు సోమవారం పెంబర్తి క్రాస్ రోడ్ ఏకశిలా టెక్నో స్కూల్, హసన్పర్తి నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ సిబిఐ జెయింట్ డైరెక్టర్ మరియు చైర్మన్ జెడి ఫౌండేషన్ చైర్మన్ వివి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఏకశిలా విద్య సంస్థల చైర్మన్ ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారు .

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 3 లక్ష్యాలను కలిగి ఉండాలని ఒకటి తల్లిదండ్రులు తనను చూసి గర్వపడే స్థాయికి ఎదగాలని, రెండవది తాను చదువుకున్న పాఠశాలకే అతిథిగా రావాలని, మూడవది తమయొక్క సంతకం ఆటోగ్రాఫ్ గా మారాలని తెలిపారు. విషయ పరిజ్ఞానంపై ఎందుకు? ఏమిటి? ఎలా? అనే దృక్పథంతో విద్యార్థులు ఉండాలని తెలిపారు. టెక్నాలజీ మనల్ని ఆడించడం కాదు మనమే టెక్నాలజీని ఆడించాలని జ్ఞానార్జన అన్నది ఒక రోజుతో ఆగకుండా ప్రతినిత్యం ఉండాల్సిందే అని తెలిపారు. . ప్రతి విద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలని, అందరిలాగా కాక కొత్తగా సృజనాత్మకతతో ఆలోచించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆకాశమే హద్దుగా ఎదగాలని, ఈ పోటీ ప్రపంచంలో మనం ఎవరిని తక్కువ అంచనా వేయలేమని అందరూ తమకు సమవుజ్జీలు గానే ఉంటారని ఎట్టి పరిస్థితుల్లో తాము ఎంచుకున్న గమ్యాన్ని చేరుకునే వరకు అలసత్వాన్ని ప్రదర్శించరాదని తెలిపారు. మారుతున్న ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ గమ్యాన్ని ముందే నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కష్టపడుతూ క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. సంస్కారం మరియు విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే తాను ఏ రంగంలో ఉన్నా కూడా ఆ రంగంలో గొప్ప వ్యక్తిగా తయారవుతారని తెలిపారు. . ప్రతి విద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలని, అందరిలాగా కొత్తగా సృజనాత్మకతతో ఆలోచించాలని తెలిపారు.

ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడా విద్యను అందిస్తున్నామని, ప్రతి విద్యార్థిలో ఉన్నటువంటి నిగూఢమైన నైపుణ్యాన్ని వెలికి తీయడానికి మా ఉపాధ్యాయ బృందం ఎల్లవేళల కృషి చేస్తుందని, తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తును ఎంతో నమ్మకంతో మా ఏకశిల విద్య సంస్థలో ఉంచారని వారి యొక్క నమ్మకాన్ని, ఆశలను, ఆశయాలను నెరవేర్చుటలో మా ఏకశిలా యాజమాన్యం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. విద్యార్థులు తామెంచుకున్న రంగంలో విశ్వసనీయతను కలిగి ఉండాలని అప్పుడే ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు పదవ తరగతిలో బిశిత 10/10 సాధించిన మరియు దితీకిని లో 475 పైగా సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మా ఏకశిలా జూనియర్ కళాశాలలో ఉచిత విద్యను ఇస్తామని ప్రకటించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు గౌరు రాజి రెడ్డి, బేతి కొండల్ రెడ్డి , గౌరు సువిజ తిరుపతి రెడ్డి , ముచ్చ జితేందర్ రెడ్డి, విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు చిదురాల దినేష్ రెడ్డి , బేతి శైలజ రెడ్డి, ముచ్చ స్వప్న రెడ్డి గార్లు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతుల్ని అలరింపజేశాయి...





## బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ

***జనగామ, జనవరి 27 ప్రభాతవార్త :***

హైదరాబాద్ తెలంగాణ భవన్లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్వి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమం బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్వి జనగామ జిల్లా కోఆర్డినేటర్ రావులతిరుమల్ రెడ్డి, మాజీ వికలాంగుల చైర్మన్ వాసుదేవరెడ్డి, బీఆర్ఎస్వి రాష్ట్రకార్యదర్శి మాచర్లశరత్ చంద్ర, ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు.




# ఎల్కతుర్తిలో విషాదం

**ఎల్కతుర్తి, జనవరి 27, ప్రభాతవార్త**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. 20సంవత్సరాల క్రితం భర్త మృతిచెందిన తరహాలోనే భార్య సైతం గుర్తు తెలియని వాహనం ఢీకొని తుదిశ్వాస విడిచిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి మండలానికి చెందిన జంగం స్వరూప (54) ఆదివారం వేకువజామున 5.40 గంటల సమయంలో సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలంలోని బంధువుల ఇంటికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. బస్సులో వెళ్దామని బస్టాండుకు నడుచుకుంటూ వెళ్తుండగా ఇల్లు దాటి 30 అడుగులు వేసిందో లేదో హనుమకొండ నుంచి హుజూరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఆమెను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె భర్త ఐలయ్య కూడా 20 ఏళ్ల కిందట బయటకు వస్తుండగా ఇల్లు దాటి 25 అడుగులు వేశారో లేదో వాహనం ఢీకొని దుర్మరణం చెందారు. ఇప్పుడు స్వరూప సైతం అదే రోడ్డులో, దాదాపు అదే ప్రాంతంలో యాక్సిడెంట్

లో చనిపోవడంతో బాధిత కుటుంబసభ్యులు విషాదంలో మునిగిపోయారు. అక్కడ రోడ్డు మలుపు ఉండటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. మృతురాలి కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదం..

మొదటిపేజీ తరువాయి

అలాగే షూటింగ్ సమయంలో విధుల్లో ఉన్న అర్చకుడు రామకృష్ణకు అధికారులు నోటీసులు జారీ చేశారు. కాగా ఈనెల 20న అనుమతి లేకుండా ముక్తేశ్వర ఆలయ గర్భగుడిలో సింగర్ మధుప్రియ ప్రైవేటు ఆల్బమ్ షూటింగ్ చేశారు. దీనిపై తీవ్ర వివాదం చెలరేగింది. సాధారణంగా కాళేశ్వర ఆలయంలో ఫొటోలు, వీడియోలు తీయడానికి అనుమతి ఉండదు. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా మధుప్రియ పాటలు చిత్రీకరించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ వివాదంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఘటనపై మీడియా వరస కథనాలు ప్రచురించింది. దీంతో దేవాదాయశాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు..

## బూత్ బంగ్లాలా ఉన్న శ్రీ సత్యసాయి హాస్పిటల్

మొదటిపేజీ తరువాయి

ఓపి దగ్గర వచ్చిన పేషంటులు, వారితో వచ్చిన వారు కనీసం కూర్చోవడానికి భవనం లేక ముందున్న ఖాళీ స్థలంలో రేకుల షెడ్డు వేసి షెడ్డు కింద కూర్చోవడంతో ఎండ, వచ్చిపోయే వాహనాలతో దుమ్ముధూళి మొత్తం వచ్చినవారి పై పడడం జరుగుతుందని వాపోతున్నారు. ఆసుపత్రిలో శానిటేషన్ సరిగా లేదు. ఆసుపత్రి యాజమాన్యం ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వివిధ రకాల జబ్బులతో ఆసుపత్రికి వస్తే జబ్బుకు తగిన మాత్రలు రాయకుండా అనేక రకాల మాత్రలు రాయడంతోపాటు రకరకాల పరీక్షల రాసి వారి జేబులు గుల్ల చేస్తున్నారు. వీటన్నింటికి కారణం ల్యాబ్ వారిదే, మెడికల్ షాప్ వారిదే కావడంతో వారు చెప్పిందే వేదం. ఆసుపత్రి లోపల ధరల పట్టిక ఉండాలనే నిబంధన ఉన్నా ధరల పట్టిక లేకపోవడం శోచనీయం. వైద్య పరీక్షల్లో కూడా ఇష్టారీతిలో డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఆసుపత్రులపై ప్రభుత్వ అధికారులు నిఘా ఉంచాలని పలువురు కోరుతున్నారు.

### పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

***బచ్చన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త :***

మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలోని పలుకుటుంబాలను ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కొద్దిరోజుల క్రితం అనారోగ్య సమస్యలతో రిక్కలబుచ్చమ్మ మరణించడంతో ఆమె కుమారుడైన ఆగంరెడ్డి, అదేవిధంగా తాళ్లపల్లి నర్సమ్మ మృతిచెందగా వారి కుమారులైన సిద్దిరాజయ్య బిక్షపతి, బొడ్డు రమేష్ భార్య సాత్విక మృతిచెందగా వారివారి కుటుంబాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కాపర్తి హరిప్రసాద్, ఇమ్మడి యాకంరెడ్డి, ఇమ్మడి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లవరం వెంకటేశ్వర్రెడ్డి, ఇమ్మడి మధుసూదనరెడ్డి, నర్ర దామోదర్, దామెర రాములు, రిక్కలనర్సింలు, భాస్కర్, రాజు, గాలితిరుపతి, బాలరాజు, సిద్దారెడ్డి, సంతోష్రెడ్డి, యాకంరెడ్డి, మహేష్ రెడ్డి, బైరగొని సంతోష్, గాలి బాల్రాజ్, బాపిరాజు, అనిల్, సతీష్రెడ్డి గుంటుపల్లి సతీష్, ప్రశాంత్, వినోద్, దామెర వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు పార్టీలు మారిన వార్డులో అభివృద్ధి ఏది ?

**25 వ వార్డు అభివృద్ధిపై మాజీకౌన్సిలర్ శ్వేత పత్రం విడుదల చేయాలి**

**సీపీఐ నేత క్యాతరాజు సతీష్ డిమాండ్**



భూపాలపల్లి రూరల్, జనవరి 27, (ప్రభాతవార్త):

గత ఎన్నికల్లో సిపిఐ బీఫామ్ మీద గెలిచి అభివృద్ధి పేరిట అధికార పార్టీలోకి మారిన 25 వ వార్డు మాజీ కౌన్సిలర్ సజ్జనపు స్వామి ఏం అభివృద్ధి చేశాడో ఆ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25 వార్డు ఇంచార్జ్ క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు.. స్థానిక కొమురయ్య భవన్లో జరిగిన సిపిఐ 25 వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశంలో.. క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ.. సిపిఐ బీఫామ్ మీద గెలిచి సంవత్సరం కాకముందే అప్పటి అధికార పార్టీ బి ఆర్ ఎస్ లోకి అభివృద్ధి పేరిట పోయి ఏం అభివృద్ధి చేయకుండా తన వ్యక్తిగత వ్యాపార అభివృద్దే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు.. కాలనీలోని సమస్యలు పట్టించుకోకుండా ఐదు సంవత్సరాలు గడిపారన్నారు.. వార్డులో ఉన్న నీళ్ల సమస్య, అంతర్గత రోడ్ల సమస్య, సెల్ టవర్ ను తొలగించడం, ప్రజల సమస్యలు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం అవడం జరిగిందన్నారు.. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పించారో, ఎంతమందికి పెన్షన్లు ఇప్పించారో, నీటి సమస్య తీర్చడానికి ఎన్ని బోర్లు వేయించారో, ఎన్నిసార్ల వాటర్ ట్యాంకర్లు పంపించారో, ఇవన్నీ కాలనీ ప్రజలకు తెలియజేయాలన్నారు.. ఎవరైనా సమస్య చెప్పుకుందామని అనుకుంటే అందుబాటులో లేని పరిస్థితి ప్రజలకు కలిగిందన్నారు. సిపిఐ పార్టీ బి ఫామ్ మీద గెలిచి అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ లోకి వెళ్లి తర్వాత ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత మళ్లీ అధికార పార్టీ కావాలి కనుక కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో వ్యతిరేకంగా ప్రచారం చేసి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు.. మూడు పార్టీలు మారిన మీరు ఏమి అభివృద్ధి చేశారో కాలనీ ప్రజలకు తెలియజేయాలని సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు... ఈ కార్యక్రమంలో 25వ వార్డు సిపిఐ సహాయ కార్యదర్శులు.. గోనెల తిరుపతి, యాకూబ్ పాషా, వెంకటేశ్వర్లు, శివ, పాష, బిల్ సింగ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సిద్దు

కోల్ బెల్ట్, జనవరి 27, (ప్రభాతవార్త




భూపాలపల్లి ఏరియా ది సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో నిర్వహించారు . ఈ సమావేశంలో అధ్యక్షులుగా సెగ్గం సిద్దు ఉపాధ్యక్షులుగా కోల రాయమల్లు, ప్రధాన కార్యదర్శిగా కెక్కెర్ల శ్రీనివాస్ , సహాయ కార్యదర్శిగా చాగర్ల రమేష్, కోశాధికారిగా లక్కాకుల మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా కే సాంబశివరావు, పెరుమాళ్ళ చంద్రమౌళి, గండి శ్రీనివాస్, మంగళపల్లి తిరుపతి ఎన్నికయ్యారు . ఎన్నికల అధికారులుగా మేకల సంపత్ కుమార్ యాదవ్ , బొమ్మన తిరుపతిరెడ్డి, సాయిని భాస్కర్ వ్యవహరించారు.

## పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా విజయలక్ష్మి

భూపాలపల్లి రూరల్, జనవరి 27, (ప్రభాతవార్త :



భూపాలపల్లి పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ రాజేశ్వర్ కార్యాలయం ఉద్యోగులు ప్రత్యేక అధికారిగా నియమించబడిన విజయలక్ష్మి కి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## టీజీవో డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

(ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



టీజీవో డైరీని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఆవిష్కరించారు. సోమవారం ఐడిఓసి కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ డైరీని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, టీజీవో సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. టీజీవో డైరీ ప్రతి సంవత్సరం అందుబాటులోకి తెస్తున్నారని, ఆర్గనైజేషన్ పనితీరు, కార్యక్రమాలను సమీక్షించడానికి, ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఉపయోగపడే ముఖ్యమైన సాధనమని ఆయన పేర్కొన్నారు. డైరీలో ప్రభుత్వ నిర్ణయాలు, జీవోలు మరియు సమకాలీన అంశాలకు సంబంధించిన సమాచారం ప్రస్తావించబడిందని ఆయన అన్నారు. టీజీవో ప్రతినిధులు తమ సంఘం యొక్క అభివృద్ధి దిశగా జిల్లా కలెక్టర్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, గెజిటెడ్ సంఘ నాయకులు నరేష్, మధుసూదన్, సునీత, మల్హార్ నాయక్, కుమార స్వామి, శ్రీనాథ్, విజయభాస్కర్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

(ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి, జిల్లా ప్రజా పరిషత్ జయశంకర్ భూపాలపల్లి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణాధికారి, అదనపు బాధ్యతల అడిషనల్ కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి మరియు కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి రవి మరియు సంఘం జిల్లా అధ్యక్షులు రామక రవీందర్ ,ఉపాధ్యక్షులు దేవేందర్ ,కోశాధికారి రాజ్ కుమార్ ,కార్యవర్గ సభ్యులు శ్రీనివాసాచారి, పవనసూరి రక్షిత ,కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ ఉద్యోగులు విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీస్‌వారితో సహకరించాలి

గార్ల, జనవరి27 (ప్రభాతవార్త:



వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించి పోలీస్‌శాఖ వారితో సహకరించాలని ఎస్సై షేక్. రియాజ్‌పాష అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాలలో భాగంగా సోమవారం స్థానిక రైల్వేస్టేషన్ నుండి ప్రధాన పురవీధులతో పాటు డోర్నకల్ రహదారి మార్గంలో ఆటో, ద్విచక్ర వాహనాలపై పోలీస్ సిబ్బందితో ర్యాలీనిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మద్యం తాగి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగుచక్రాల వాహనదారులు సీటుబెల్టు తప్పని సరిగా ధరించాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పని సరిగా కలిగి ఉండాలని సూచించారు. మైనరులు వాహనాలు నడిపితే సంబంధిత తల్లిదండ్రులకు జరిమాన విధించబడుతుందన్నారు. నెంబర్‌ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, రోడ్డు దాటుతున్నప్పుడు ప్రమాదాలు జరగకుండా సంబంధిత లైట్ ఇండికెటర్లు ఉపయోగించాలని, వేగంగా వాహనాలు నడపరాదని, అతివేగం ప్రాణగండమని, నిదానమే ప్రధానమని, మొబైల్‌ఫోన్ మాట్లాడుతు వాహనాలను నడపరాదన్నారు. ప్రతిఒక్కరు నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది శ్యామ్, జయరాజ్, సుధాకర్, రాంనర్సయ్య, నాగరాజు, తదితరులున్నారు.

## బాధితకుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

గార్ల, జనవరి27 (ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్‌సర్క్యూట్ సంభవించి సామాగ్రి దగ్గమై ఆర్థిక నష్టం వటిల్లిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న వేర్వేరుగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌కు గురైన ఇంటిని వారు వేర్వేరుగా సందర్శించి బాధిత కుటుంబాన్ని వివరాలను అడిగి తెలుసుకొని ఓదార్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడతు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం రోడ్డులో ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్‌సర్క్యూట్‌కు గురై పాక్షికంగా ఇళ్ళు కాలిపోయి, ఇంట్లో సామాగ్రి దగ్గమైన బాధిత కుటుంబం బత్తుల వెంకన్న కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ మండల సీనియర్ నాయకులు పోతుల నర్సింహరావు, లావుడ్య భీముడునాయక్, ధరావత్ వీరన్న, తదితరకులున్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

(ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను వ్యక్తిగతంగా తెలుసుకుని, వారి నుండి తీసుకున్న 89 దరఖాస్తుల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని, అట్టి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE
HON'BLE III ADDL. DISTRICT
JUDGE, R.R. DISTRICT
AT : L.B. NAGAR
O.S. No. 232 OF 2022

Between:
Dr. Prem Raj Aliaboyina ...Plaintiff
AND
Abdul Ahmed Khan and 45 others ...Defendants

**NOTICE**

To
Mohammed Abdul Aleem
S/o. Late Mohammed Abdul Hameed,
R/o. H.No.3-2-29, Raipura,
Hanmakonda, Warangal District,
TG - 501 001.

Take notice that the above named Plaintiff has filed suit for Cancellation, Recovery of Possession and Consequential Injunction against you and others in respect of suit schedule property. The above case is posted to 07-02-2025 for your appearance and written statement. Please make in convenient to be present before the Hon'ble Court along with Written Statement if any either in person or through pleader at 10:30 AM on 07-02-2025 failing which the matter will be heard in your absence and set-exparte basing on the documents available on records.

//By order of the Court//

M/s. A. Ramesh Yadav
Shobha Rani
Advocates
14-158, Shamshabad Village & Mandal,
R.R. District. Cell No. 9440097099




## కాళేశ్వరం దేవస్థానం ఈఓ గా శనిగెల మహేష్

కాళేశ్వరం,జనవరి 27,(ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం నూతన ఈఓగా శనిగెల మహేష్.సోమవారం బాధ్యతలు స్వీకరించారు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు గతంలో రెండేళ్ల పాటు కాళేశ్వరం ఆలయంలో గ్రేడ్ 1 అధికారిగా విధులు నిర్వర్తించి రేగొండ మండలం కొడవటంచ ఆలయానికి బదిలీ పై వెళ్లిన మహేష్ తిరిగి బాధ్యతలు చేపట్టడంతో కాళేశ్వరంలో ఫిబ్రవరి లో జరిగే కుంభాభిషేకం మే నెలలో సరస్వతి పుష్కరాలు ఉండడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది ఈవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన మహేష్ దేవాలయంలో జరుగుతున్న పలు పనులపై దృష్టి పెట్టి ఆలయ పాలనను గాడిలో పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

### డిఆర్ డిఓ నరేష్

కాటారం, జనవరి 27, (ప్రభాతవార్త




స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని డి ఆర్ డి ఓ నరేష్ అన్నారు. సోమవారం కాటారం రైతు వేదిక నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత మూడు సంవత్సరంలో వందరోజులు పూర్తి చేసుకున్న 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి ఉన్నతి కార్యక్రమం కింద కృషి విజ్ఞాన కేంద్రం హనుమకొండ శాస్త్రవేత్తలతో పాడు పరిశ్రమ సేంద్రియ వ్యవసాయం, చేపల పెంపకం , కంపోస్ట్ షెడ్ మొదలైన వాటిపై శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి ముఖ్య అతిథిగా డిఆర్డిఓ పి.నరేష్, ఏపీడీ మంజుల దేవి , డిపిఎం వినేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ నరేష్ మాట్లాడుతూ..స్కిల్ డెవలప్మెంట్ కింద ఎలక్ట్రిషన్, ప్లంబర్, టీవీ మెకానిక్, సెల్ ఫోన్ మెకానిక్, డ్రైవింగ్, టైలరింగ్ మొదలైనవి శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్నవారు హనుమకొండలో ట్రైనింగ్ తీసుకువచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మలహార్ రావు మరియు పలిమెల 5 మండలాల నుంచి ఉపాధి కూలీలు, ఎపివో లు , ఏపీఎంలు , టిఏ లు, సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఏఎ లు హాజరయ్యారు.

## నాయకపోడు యువతకు టీ షర్టుల పంపిణీ

కాటారం, జనవరి 27, (ప్రభాతవార్త

త్వరలో జరగబోయే కాటారం మండలం ప్రతాపగిరి గొంతెమ్మ గుట్ట లక్ష్మీదేవర జాతరలో భాగంగా శంకరాంపల్లి గ్రామపంచాయతీలోని నాయక పోడ్ వాళ్లకి తాజా మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ 30 టీ షర్ట్ లను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కెర తిరుపతి, బోనగిరి శ్రీకాంత్, కోటపర్తి శ్రీను, కందునూరి రంజిత్, రెడ్డిపెల్లి రవి, బండారి మల్లేష్, గోనె మహేష్, గెల్ల రాజు, రవితేజ మరియు నాయకపోడ్ అధ్యక్షులు కొలకాని లక్ష్మణ్ పాల్గొన్నారు.



## రేగులగూడెం ఏఈఓ అస్మాకు ఘన సన్మానం

కాటారం, జనవరి 27, (ప్రభాతావార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం ఏఈఓగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ అస్మా రైతుల మన్ననలు పొందుతు ప్రజలకు అందుబాటులో ఉండి విధి నిర్వహణలో బాగంగా ఉత్తమ పని తీరు కనబర్చిన అస్మాకు రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26న ప్రశంశా పత్రం ఇచ్చిన సందర్భంగా సోమవారం రేగులగూడెం మరియు గంగారం గ్రామ రైతులు వారిని ఘనంగా రైతు వేదికలో శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేగులగూడెం, గంగారం మాజీ సర్పంచ్ లు అయిలినేని నవీన్ రావు, తెప్పల దేవేందర్ రెడ్డి, కుదుదుల కిష్టయ్య, గంట్ల నరసింహా రెడ్డి, గంధం బాలరాజ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, దావు రాజేందర్ రెడ్డి, కాల్వపల్లి బుచ్చయ్య, పాగే సురేష్, బండం లింగయ్య, భూతం రాజబాబు, నూకల సారయ్య, పాగే సమ్మయ్య, సోదారి సమ్మయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

### పిఆర్ టియు మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్

మహాముత్తారం, జనవరి 27, (ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు భద్రతలేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్ టియు మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలకేంద్రం లో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుకూలంగా ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2004 సెప్టెంబర్ 1 నుండి సీపీఎస్ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. భద్రత లేని సీపీఎస్ విధానాన్ని దేశ వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారన్నారు. పెన్షన్ అనేది భిక్ష కాదు పెన్షన్ అనేది ప్రభుత్వ ఉద్యోగి హక్కు అని, సీపీఎస్ విధానాన్ని ఉద్యోగులు అందరు వ్యతిరేకిస్తున్న దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఏదో కంటి తుడుపు చర్యగా పాత పెన్షన్ పోలి ఉండేలా తమ ఉద్యోగులకు తేది 01042025 నుండి యుపీఎస్ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రాలను ఈ స్కీంను అమలు చేయమని కోరే అవకాశం ఉన్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చినందు వలన సీపీఎస్ , నుండి యుపీఎస్ విధానం కాకుండా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రవి నాయక్, అజ్మీర రవీందర్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు కృష్ణమోహన్, కామిడి సతీష్ రెడ్డి, జయమధుకర్ రావు, సాంబయ్య, రవీందర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, గీతారాణి, సంతోష్ బాబు, సుల్తాన్ పాషా, గూడెం పాపయ్య, రమేష్, హనుమంతు, మంజుల, రాజబాబు, సతీష్ రెడ్డి, వెన్నెల, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు అభినందనలు

భూపాలపల్లి టౌన్, జనవరి 27, (ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా పద్మశాలి కులస్తులు ఎంపికై అవార్డు పొందడం పట్ల తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండా రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ వేముల శ్రీనివాస్, సింగరేణి అధికారి గంగినేని సతీష్ , వేముల రాజమోళి ,సిద్దాంతి శ్రీనివాసరావు , పోలీస్ శాఖ నుండి ముదిగొండ బాలకృష్ణ ఉత్తమ అధికారులుగా ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలుపుతున్నట్లు వారు ప్రకటించారు.



## పద్మశ్రీ రావడం మాదిగ జాతికి గర్వకారణం

కాటారం, జనవరి 27, (ప్రభాతవార్త

కేంద్ర అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకి వరించడం యావత్తు మాదిగ జాతికే గర్వకారణమని కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఎమ్మార్పిఎస్ శ్రేణులు, మాదిగ సోదరులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..కులం పేరు చెబితేనే సిగ్గుగా భావించే పరిస్థితి నుండి నేను మాదిగను అని గర్వంగా చెప్పుకునేలా చేసిన ఘనత మంద కృష్ణ మాదిగదేనని కొనియాడారు. కేవలం ఎమ్మార్పిఎస్ ఉద్యమాలే మాత్రమే కాకుండా ఆరోగ్య శ్రీ,, ఫింఛన్ల పథకాల అమలుకై పోరుబాట సాగించాడని గుర్తుచేశారు. అదేవిధంగా తెలంగాణలో ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయడమే ధ్యేయంగా ఫిబ్రవరి 7వ తేదీనా నిర్వహించే వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికై మండలంలోని మాదిగ జాతి ప్రజానీకం తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ వర్కింగ్ గద్దల మహేష్, ఉపాధ్యక్షుడు చీపెల్లి చిన్ని, కదారి విక్రం, రామిళ్ల కిరణ్, కోటపర్తి శ్రీనివాస్, కొండయ్య, రాజేంద్ర ప్రసాద్, రామిళ్ల రాజు, సునీల్, సమ్మయ్య, స్వామి, బొడ్డు పోశయ్య, పొట్ట రమేష్, బాపు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతక విజేతకు సీ అండ్ ఎం డి సన్మానం

కోల్ బెల్ట్, జనవరి 27, (ప్రభాతవార్త



ఈనెల 13,14 ,15 తేదీలలో కలకత్తా రాష్ట్రంలోని అసోన్ సోల్ లో కోల్ ఇండియా స్థాయి కల్చరల్ పోటీలు నిర్వహించగా సింగరేణి జట్టు తరపున భూపాలపల్లి ఏరియాకి చెందిన అడిచర్ల శ్రీనివాస్ కూచిపూడి నృత్యంలో అత్యంత ప్రతిభ కనబరచగా బంగారు పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా రిపబ్లిక్ దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ ఫంక్షన్ కొత్తగూడెంలో ఆ సంస్థ సీఎండి బలరాం బంగారు పతక విజేత అడిచర్ల శ్రీనివాస్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా సి అండ్ ఎండి మాట్లాడుతూ శాస్త్రీయ నృత్యంలో కోలిండియా స్థాయిలో బంగారు పతకాన్ని సాధించిన అడిచెర్ల శ్రీనివాస్ ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలను సాధించాలని ఆకాంక్షించారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత గంగాధరికి రాజుకు సన్మానం

చిట్యాల జనవరి 27( ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఇన్ చార్జ్ గంగాధరి రాజు ను సోమవారం హమాలీ కార్మికు లు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రా హుల్ శర్మ , జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే , భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనా రాయణ రావు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చిట్యాల సివిల్ సప్లై గోదాం హమాలీలు గంగాధరి రాజును శాలువాతో సన్మాని చారు. హమాలీ కార్మికుల అధ్యక్షుడు సరిగొమ్ముల సురేష్, కార్మికులు కట్కూరి కుమార్, శీలపాక నాగరాజు, కట్కూరి శ్రీనివాస్, దాసరపుసృజన్ కుమార్, మొలుగురి ఐలయ్య, బండారి మధుకర్ పాల్గొన్నారు,



# మద్యం ధరలకు స్వేచ్ఛ ! బెల్ట్ షాపుల లీలలు !

( పరకాల ప్రభాత వార్త )

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి నుంచి మద్యం షాపులకు సీలు వేశారు. దాంతో మద్యపాన ప్రియులు ఆదివారం తెల్లవారుజామున బెల్ట్ షాప్ లను ఆశ్రయించారు. ఇదే అదనుగా తీసుకున్న బెల్ట్ షాప్ నిర్వాహకులు రూ. 80 ఉన్న ఒసి 90 ఎం.ఎల్ బాటిల్ ను రూ. 120 లకు విక్రయిస్తుండడంతో మందు బాబులకు దిమ్మ తిరిగినట్లు అయింది. మద్యం కన్నా మద్యం ధరల కిక్కు వారికి మత్తు ఎక్కేలా చేసింది. తెల్లవారు జాము నుంచి ఆదివారం రాత్రి దాకా నిరాటకంగా ఆ షాపులు కొనసాగాయి. వివిధ రకాల 90 ఎం.ఎల్ కు అదనంగా రూ. 30 నుంచి రూ. 40 వసూలు చేశారు. బహిరంగంగా అమ్మకాలు జరుగుతున్నప్పటికీ ఆటో ఎక్సైజ్ అధికారులు గానీ పోలీసులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. అన్ని బెల్ట్ షాపుల్లో యదేచ్ఛగా సిట్టింగ్ కూడా కొనసాగింది. పరకాల లోని మద్యం షాపులకు సీలు వేయడంతో ఆదివారం రోజున వైన్ షాపుల్లో జరిగే విక్రయాల అంతా బెల్టు షాపుల్లో అమ్మకాలు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనాపటికి ఎక్సైజ్ శాఖకు బెల్ట్ షాపులు ఆదాయాన్ని సమకూర్చుతున్నాయని దాడులు చేయకుండా ఊరుకున్నారా ? లేక వారిచ్చే తాంబూలాల కోసమా అనే సందేహాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# పరకాల మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్

పరకాల జనవరి 27 (ప్రభాత వార్త )

పరకాల పురపాలక సంఘం పాలకవర్గ కాలపరిమితి ఆదివారం ముగియడంతో ప్రత్యేక అధికారిని నియమిస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్



ప్రావీణ్య ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డిని పరకాల పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

పరకాల జనవరి 27( ప్రభాత వార్త )

సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలాన్ని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. సోమవారం గీసుగొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో సోలార్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఇందుకోసం ఆర్థిక చేయూతను అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాల గ్రూపులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. సంగెం లో మినీ ఇండస్ట్రియల్ పార్క్ లో ఏర్పాటు చేసి తద్వారా మహిళా గ్రూప్ సభ్యులకు ట్రైనింగ్ ఇప్పించి, మార్కెటింగ్ నైపుణ్యాలు నేర్పించి, వారు తయారు చేసిన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా విక్రయించెందుకు తగుప్రణాళికలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తల సమక్షంలో హనుమండ్ల రాజా రామ్మోహన్ రెడ్డి గారి బర్త్ డే సంబరాలు

రాయపర్తి ప్రభాతవార్త జనవరి 27

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుంది రాజా రామ్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారి భర్త పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి ద్వితీయ పుత్రుడు శ్రీ హనుమండ్ల రాజా రామ్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన రాయపర్తి మండలం కొండాపురం గ్రామ పార్టీ శ్రేణులునేడు రాజా రామ్మోహన్ రెడ్డి గారి జన్మదినోత్సవ సందర్భంగా రాయపర్తి మండలంలోని కొండాపురం గ్రామంలోనీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామల సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో అర్చకుల మంత్రోత్స రణల ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపి, నియోజకవర్గ నాయకులు రాజా రామ్మోహన్ రెడ్డి గారి జన్మదినోత్సవం సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసినటువంటి జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసినా గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమాన్ల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు ఉచిత వైద్య శిబిరాని ఏర్పాటు చేసిన మాదారపు అశోక్, మరియు, స్థానిక నాయకులను, అభినందివారు గ్రామంలోకి వస్తున్న ఝాన్సీ రెడ్డి గారి కుటుంబానికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు, అడుగడుగునా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, గ్రామంలో పర్యటించి, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లను, ప్రజల అవసరాలను తెలుసుకున్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వైద్య అవసరాల కోసం వెళ్లే అవసరం లేకుండా రాజా రామ్మోహన్ రెడ్డి గారి జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని, గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారుజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణుల నాయకుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అని, వేడుకలు నిర్వహించిన పార్టీ శ్రేణులకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నాలుగు గ్యారంటీలు, అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు తమ తమ దృష్టికి వచ్చిన గ్రామ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే త్వరలో వాటి పరిష్కార దిశగా పనిచేస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్రం ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతి పదంలో నడుస్తుందని, విపక్ష పార్టీల విమర్శలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, నాలుగు గ్యారెంటీలలో అందించినట్లు,మార్చిలోగా మిగతా అన్ని గ్రామాల్లో,అమలు చేస్తున్నట్లు, తెలిపారు,రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్న అర్హులైన అందరికీ, సంక్షేమ పథకాలు, అందిస్తామన్నారు, అభివృద్ధి సంస్థలను నిరంతర ప్రక్రియలను, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల అందిస్తాం అని తెలిపారు,ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలం లోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్లు, మరి కొద్ది రోజుల్లో మిగతా గ్యారేటీలు అన్ని అమలు చేసినట్టు తెలిపారు, ఎమ్మెల్యే గారి వెంట ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఏ ఎం సి చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మరియు మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

## మున్సిపల్ కౌన్సిలర్ లను సన్మానించిన పగడాల

పరకాల జనవరి 27 (ప్రభాత వార్త )

రానున్న రోజుల్లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని, పరకాల పురపాలక సంఘం పై బీజేపీ జెండా ఎగరేస్తామని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. సోమవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న బీజేపీ కౌన్సిలర్లను కాళీ ప్రసాదరావు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ పదవి కాలం పూర్తి చేసుకున్న బీజేపీ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్, ఆర్ పి జయంత్ లాల్, కొలనుపాక భద్రయ్య,




బెజ్జంకి పూర్ణ చారి లను డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధి కోసం ఐదేళ్లలో బీజేపీ పార్టీ కౌన్సిలర్లు చక్కగా పనిచేశారని కితాబించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి కోసం నిరంతరం పని చేసిన కౌన్సిలర్లు ప్రజల మన్ననలు పొందారని అన్నారు. నిరంతరం ప్రజాసేవలో ముందుకు సాగాల్సిందిగా ఆయన వారికి సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పరకాల మున్సిపాలిటీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పని చేయాలని ఈ సందర్భంగా కాళీ ప్రసాదరావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, కాంగ్రెస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే పురపాలక సంఘం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్, పట్టణ మాజీ అధ్యక్షులు మార్త భిక్షపతి, పరకాల మండల అధ్యక్షుడు కాసగాని రాజ్ కుమార్ ,నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్,నాయకులు మార్త రాజభద్రయ్య,దగ్గు విజేందర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, మేకల రాజువీరు, యర్రం రామన్న,గోగుల రాజీ రెడ్డి,ఆకుల రాంబాబు,కుక్కల విజయ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వెలిశెట్టి శారద,ఆర్ పి సంగీత, పున్నం అశోక్, మిరుదొడ్డి నరేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించేది లేదు.

శాయంపేట, జనవరి 27, ప్రభాతవార్త:

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించేది లేదని శాయంపేట ఎస్సై పరమేష్ హెచ్చరించారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఈనెల 26 తేదీన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ సభలో మద్యం మత్తులో ఇదే గ్రామానికి చెందిన బొమ్మకంటి ప్రశాంత్ వేదిక పైకి కోడిగుడ్లతో దాడి యత్నానికి పాల్పడడంతో కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి పరకాల కోర్ట్ లో హాజరుపరుచగా మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించినట్లు వెల్లడించారు. చట్ట వ్యతిరేక చర్యలకి పాల్పడితే సహించేది లేదని చట్టం పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# కోడిగుడ్ల ధరను భరించలేం

**ములుగు, జనవరి 27, (ప్రభాతవార్త :**

రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఏఒ గారికి వినతిపత్రం అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ, విద్యార్థులను తల్లుల లాగ చూసుకునే వంట కార్మికులకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుంది అన్నారు, కోడి గుడ్డ కు ప్రభుత్వం రూపాయలు 5 లు చెల్లిస్తుంటే మార్కెట్లో రూ 7 నుండి రూ 8 వరకు లభిస్తుంటే కల్లముందే రూ 3, నష్టం కనిపిస్తుంటే విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించకుండా తప్పనిసరిగా వారానికి మూడు కోడిగుడ్లు అందించాలని ఒత్తిడి చేయడం ఏమిటని అన్నారు, అలాగే అతి తక్కువ మెనూ చార్జీలు ఇస్తూ నాణ్యమైన భోజనం అందించడం సాధ్యం అవుతుందా అధికారులు ఒకసారి ఆలోచన చేయాలని సూచించారు, అలాగే ఎవరికి కోపం వచ్చినా ఏదో ఒక సాకు చూపి వంట కార్మికులను తొలగించడానికి ప్రయత్నాలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు, అందుకే మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా రూపాయలు 25 చెల్లించాలని, కోడిగుడ్లు, గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు వంట కార్మికులను తొలగించకుండా జిఒ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




ఇంకా ఎలాంటి పారితోషికం లేకుండా రాగి జావ అందించడం సాధ్యం కాదు అన్నారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ 10 వేల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఇంకా అనేక సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈరోజు నుండి కోడిగుడ్లు నిలిపి వేస్తున్నామని అన్నారు అధికారులు కూడా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐటియుసి నాయకులు, బండి నర్సయ్య,అంజద్ పాష, ముత్యాల రాజు, బోడ రమేష్,తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సామల రమ, గున్నాల రాజకుమారి, జనగాం శోభ, పోరెడ్డి ప్రమీల, గద్దం భారతి, భవాని, రాజేశ్వరి ,కుమారి, శారధ, ఎల్లక్క, సరిత వసంత, సమ్మక్క, మణెమ్మ, స్వరూప,వనజ, లక్ష్మీ, మోనిక, కొమురయ్య, శ్రీనివాస్, రాజకుమారి, పద్మ, జానకి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు..

# ములుగు వార్త

## కేటీఆర్ ను కలిసిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న

**టిఆర్ఎస్ పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని సూచించిన కేటీఆర్**



**ములుగు, జనవరి 27, ప్రభాతవార్త :** హైదరాబాదులోని నంది నగర్ లో మాజీ మంత్రి వర్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న గారు తన రాజకీయ గురువు అయినటువంటి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారితో కలిసి పుష్పగుచ్ఛమ్ అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారు మాట్లాడుతూ జంపన్న మీరు చేసే సేవా కార్యక్రమాలు బాగున్నాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో ములుగు జిల్లాలో బి ఆర్ ఎస్ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జంపన్న గారితో పాటు గుండారపు రాజు గంగపుత్ర ,బాధవత్ రాజ్ కుమార్,విక్రమ్ యాదవ్, అన్నారపు నాగార్జున, ములుగు రాజన్న,వేణు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, హాజరయ్యారు.

## సిపిఎస్ ను రద్దు చేయాలని తహసిల్దార్ కు పిఆర్టియు వినతి

**ములుగు, జనవరి 27, (ప్రభాతవార్త :**



కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పిఆర్టియు రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు వెంకటాపూర్ పిఆర్టియు సంఘం మండల అధ్యక్షులు ఆడిచెర్ల రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ గిరిబాబుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు గురిబండగా మారిన సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ బండి సురేష్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పెండ్యాల సలేంద్రం గారు మరియు శ్రీ పావుశెట్టి శ్రీనివాస్ గారు, రాష్ట్ర కార్యదర్శి చిట్టి బొమ్మల శ్రీనివాస్ గారు,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కనుకుంట్ల కిషోర్ బాబు గారు,మండల కార్యదర్శి శ్రీ పోతునూరి రమేష్ గారు మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ బానోతు రాజేందర్ గారు శ్రీ నరేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి

**నల్లబెల్లి, జనవరి 27, (ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ఏకీకృత పెన్షన్ స్కీమ్ యూపీఎస్ వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరిద్దరించాలని కోరుతూ భోజన విరామ సమయంలో తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి నిల్లబెల్లి మండల శాఖ పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నకిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఈశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పురం భద్రీనాద్, కండివెండి వెంకటరామనర్సయ్య, లడె రవీందర్, జిల్లా కార్యదర్శి శనిగరం శ్రీనివాస్, మండల అసోసియేట్ అధ్యక్షులు బానోతు కృష్ణ, నూతన ఉపాధ్యక్షులు జి.సునీల్, అనిత, మౌనిక, అనూష, భాగ్యశ్రీ, మనోజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**నెక్కొండ, జనవరి 27, (ప్రభాతవార్త**



మృతుడి కుటుంబాన్ని పత్తిపాక తాజామాజీ సర్పంచ్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, అడ్వకేట్ లావుడ్య సరిత, తిరుమల్ చౌహాన్ పరామర్శించి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు పసునూటి లక్ష్మీనారాయణ, కోఆప్షన్ సభ్యులు బానోతు గోపి, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్‌కుమార్, పత్తిపాక మాజీ ఉపసర్పంచ్ బోడ సురేష్, మాజీ వార్డు సభ్యులు లావుడియా రమేష్, వాసునాయక్, పత్తిపాక మాజీ ఉపసర్పంచ్ దొమ్మటి నారాయణ, పత్తిపాక కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ చక్రు, బోడ లక్ష్మణ్, బానోతు మాను, బోడ వాగ్యా, బానోతు రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ బానోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు

## ప్లోబస్ ప్రదర్శనకు ఎంపికైన నెక్కొండ విద్యార్థినీలు

**నెక్కొండ, జనవరి 27, (ప్రభాతవార్త**



ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి యాత్రలో భాగంగా నెక్కొండ టీజీఆర్ఎస్ బాలికలు ప్లోబస్ ప్రదర్శనకు ఎంపిక కావడం చాలా సంతోషకరమని పాఠశాల ప్రిన్సిపాల్ వి.మమత అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం కలల సాకారం చేసే దిశలో భాగంగా కలాం స్ఫూర్తి యాత్ర పేరిట మన రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడం, నూతన ఆవిష్కరణలకు ఉపయోగపడే విధంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పీఎంశ్రీ తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాల బాలికలు ఎంపిక కావడం విద్యార్థినీలందరికి ప్లోబస్‌లోని 16 రకాల సాంకేతిక పరిజ్ఞానాన్ని సంబంధించిన పరికరాలను ప్రదర్శించారు. ఈ యాత్ర సీఈవో లావ్‌బాబు టెక్నాలజీ గురించి విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా వివరించారు.

## జిల్లా ఉత్తమ అధికారిని సన్మానించిన పిఆర్టియు సంఘం

**ములుగు, జనవరి 27, (ప్రభాతవార్త :**



వెంకటాపూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రాజును జిల్లా కలెక్టర్ ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి రిపబ్లిక్ డే ఉత్సవాల్లో మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందజేసిన సందర్భాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండల పి ఆర్ టి యు టి ఎస్ శాఖ అధ్యక్షుడు ఆడిచెర్ల రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు ఎంపీడీవోను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ బండి సురేష్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పెండ్యాల సలేంద్రం గారు మరియు శ్రీ పావుశెట్టి శ్రీనివాస్ గ్నారు, రాష్ట్ర కార్యదర్శి చిట్టి బొమ్మల శ్రీనివాస్ గారు,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కనుకుంట్ల కిషోర్ బాబు గారు,మండల కార్యదర్శి శ్రీ పోతునూరి రమేష్ గారు మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ బానోతు రాజేందర్ గారు శ్రీ నరేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కు సన్మానం చేసిన పిఆర్టియు

**ములుగు, జనవరి 27, (ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండల తాసిల్దారుగా విధుల్లో చేరిన గిరిబాబును పి ఆర్ టి యు టి ఎస్ వెంకటాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని ఈ సందర్భంగా సంఘ బాధ్యులు ఆయనను కోరారు ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు ఆడిచర్ల రాజయ్య, బండి సురేష్ సూత్రాల రవి, పెండ్యాల సలేంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ


**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు అశోక్ సూచనల మేరకు,.సోమవారం నాడు గోవిందరావుపేట మండల కేంద్రంలోని గోవిందరావుపేట, లక్ష్మీపురం, బాలాజీనగర్, మరియు మొద్దులగూడెం గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు రాగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ 9 మంది లబ్ధిదారులకు 2 లక్షల 9,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిది లబ్ధిదారుల వివరాలు...కసుకుర్తి సుష్మా గోవిందరావు పేట గ్రామం భూక్యా రోజా రూపాయలు గోవిందరావుపేట గ్రామం, పోలేపాక స్వామి గోవిందరావుపేట గ్రామం తండా రమ లక్ష్మీపురం గ్రామంపెరుమాండ్ల రవీందర్ మొద్దులగూడెం గ్రామం పెరుమాండ్ల రమ మొద్దులగూడెం గ్రామం,ఇస్లావత్ రవి బాలాజీనగర్ గ్రామం ,అజ్మీర బిక్కు బాలాజీనగర్ ఎస్.కె ఫజల్ పాషా,మొత్తం తొమ్మిది మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, పెండెం శ్రీకాంత్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సారయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రాజు, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొండపర్తి భూములకు జలకళ!!

**20 మంది రైతుల పొలాల్లో బోర్లు,సోలార్లు ,,**
**రెండు బోర్లతో ట్రాయల్ రన్ చేసినరైతు సీతారాములు,**
**వ్యవసాయ భివృద్ధిదిశగా కొండపర్తి.**
**రైతులకు తప్పిన సాగునీటి కష్టాలు,**
**ఫిబ్రవరి2 న రాష్ట్రగవర్నర్ రెండుపనులకు శంఖుస్తాపన.**



**తాడ్వాయి ప్రభాతవార్త (27 జనవరి)** మండలంలోని కొండపర్తి గ్రామం లో రైతులు సిరులు పండించనున్నారు . .ఈగ్రామంలో ఉన్న రైతులంతా సాగునీరు లేకభూముల్లో పంటలు పండక బీల్లుగ మారాయి. భూములపై రైతులు ఆశలు వదులు కున్నారు. వర్షాలుకురిస్తెనె పంటలు పండేది. సీతక్కచొరవతొ గ్రామాన్ని అభివృద్ధిచేయాలని నిశ్చయించారు. గ్రామంలోని 20మందిరైతులకు చెందిన భూముల్లో మొదటగా బోర్లు, వేసి సోలార్లు అమర్చడంతో సౌరశక్తివలన బోర్లు పొలాలొనీళ్లు పోస్తున్నాయి .ఐటిడీఏ అధికారులు గ్రామాన్ని సందర్సించి, ప్రస్తుతానికి గ్రామంలోని రైతు భూమిలో రెండుబోర్లు,వేసిదానికి సోలార్లను అమర్చారు.దీంతో ఇద్దరు రైతుల పొలాల్లో ట్రాయల్ రన్ చేశారు ఇర్పసీతారాములు ఇందుకు సాక రించారు. మిగాతావి వారంలో పూర్తిచేస్తామని ఐటిడిఏ అధికారులు తెలిపారు. ఈ రెండు బోర్లు ప్రారంబించగా నీళ్లుబాగానె పోస్తున్నాయి. మిగా పనులన్ని పూర్తయినాయి. రోడ్డు,ఇందిరమ్మ ఇండ్లు మిగిలాయి. కొండపర్తి భూముల్లో ఇక నుంచి బంగారం పండ నుందని,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు .రెండుపంటలు పండు తాయన్నారు. ఎన్నొఎండ్లుగాభూముల సాగుఅనేది తెలియదని,రైతులు వాపోయామని తెలిపారు. ఫిబ్రవరి2 నరాష్ట గవర్నర్ కొండపర్తికి వచ్చిశంఖుస్తాపన చేయన్నున్నారు. అని గ్రామస్తులు తెలిపారు.కొండపర్థిలో చాలా అభివృద్ధి పనులు చేస్తున్నందున రాష్టగవర్నర్ కు కృతజ్ఞులు తెలిపారు ఎల్లకాలం రుణపడి ఉంటామని తెలిపారు. మంత్రిసీతక్క కృషిఎంతొ ఉందని హర్షంవ్యక్తంచేస్తున్నారు. వారంలోగ ఈరెండుపనులు కార్యరూపం రానున్నాయి. మండలకేంద్రానికీ కూతవేటులొ ఉంది. అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటుంది. సీతక్కపట్టు పట్టి కొండపర్థిని అద్దంలొ చూపించనున్నారు.

**మాఊరిలొ సర్కార్ పనులు చేస్తున్నారు**





నాపేరు ఈసం నాగేశ్ మాపొలాలకు నీళ్లులేక ఖాళీగా ఉండేది. పంటలు పండక అన్నంలేదు ఎన్నొదపాలు సీతక్క కుచెప్పాము, ఇప్పుడు బోర్లువేసి సోలార్ పెడుతున్నారు. బోర్లునీళ్లుపోస్తున్నాయి. ఇకనుంచికొండపర్తిలో భూములకు సాగునీళ్లకొదువలేదు. రెండుపంటలు వేయవచ్చును. పనులు కూడ చేతినిండా ఉంటాయి. కూలీలకు కూడపనులు లభిస్తాయి.ఇరువై కుటుంబాలలో సిరులు పండించనున్నారు

## 12 రోజులె,,,మిని జాతర

**సాగుతున్న విద్యుత్ పనులు**
**ముమ్మరంగా పారుశుద్య పనులు**
**రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ**
**తాగునీరులేక దాహంతొ భక్తులు అవస్తలు**
**కన్నెత్తిచూదని ఐటిడీఏ అధికారులు.**

**తాడ్వాయి ప్రభాతవార్త (27జనవరి)** సమ్మక్కసారలమ్మ చిన్నపండుగ రానెవచ్చింది. ఫిబ్రవరి మాఘశుద్ధపౌర్ణమి 12,,13,,14,,25 తేదీలలో నిర్వహించు టకు పూజారులు రంగంసిద్ధంచేస్తున్నారు. పూజారులంతా ప్రత్యేక సమావేశమై జాతర నిర్వహనపై మాట్లాడుకున్నారు. మినిజాతర దగ్గరపడింది. ఇంకా పదిహేను రోజులె మిగిలింది. మేడారం, కన్నెపెల్లి, దొడ్ల,పూనుగొండ్లలో పూజారులంతా రంగాన్ని సిద్ధంచేస్తున్నారు. పూజారులకు కావలసిన సామాగ్రిని ఐటిడిఏ ద్వారా ప్రభుత్వం సిద్ధచేయవలసి ఉంది. గ్రామాలలోని ఆలయాలను సిద్దంగా ఉంచారు. సాగుతున్నవిద్యుత్ పనులు!!

## కాటాపురం చిన్నబడి అభివృద్ధికి బాటలువేయండి

**విద్యాప్రగతి, క్రీడల్లొ అగ్రస్తా నం లొ విద్యార్థులు**
**మండల కంప్యూటర్ విద్యను ఈబడిలొ ప్రోత్స హించాలి**
**గ్రామపెద్దలు కూడ ఈ బడి సమస్యలను పట్టించుకోవాలి**

**తాడ్వాయి ప్రభాతవార్త (27జనవరి)** మండలంలోని కాటాపురం చిన్నబడి అభివృద్ధిన పటాటించుకోని అభివృద్ధికి బాటలువేయాలి. చిన్నవయస్సులొ ఉన్నప్పుటికి విద్యార్థులు విద్యా ప్రగతిలొ ముందంజలొ ఉన్నారు. క్రీడలలొ సైతం గ్రామస్తాయి నుంచి మండల స్తాయిలొ గెలుపొందారు. కంప్యూటర్లను మాబడికి కూడసాయంచేస్తె మేముకూడ నేర్చుకుంటామని అంటున్నారు. అయిదవ తరగతి విద్యార్థులు తెలివి,తేటల్లొ ఎందులొ తీసిపోని విదంగా ఎదుగు తున్నామని విద్యార్థులు అంటున్నారు. మారుమూల గ్రామం అయినప్పటికి చదువులొ ఆనిముత్యాలమని విద్యార్థులు నిరూపిస్తున్నారు. మాబడి హెడ్మాష్టర్ ఎంతొ కృసి చేస్తున్నారు. ఉన్నమహిళాఉపాద్యాయులు డిప్యూటేషన్ పై వేల్లారు ఇప్పుడు పాఠశాల్లొ హెడ్మాష్టర్ ఒకరె ఉన్నారు. మండల విద్యాశాఖ అధికారి దృష్టిపెట్టి ఇద్దరు ఉపాద్యాయులను పంపిస్తె విద్యా బోదన కుంటు పడ కుండా ఉంటుంది,పాఠశాలలొ నెలకొన్న సమస్య లను పట్టించుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. గ్రామస్తులు పెద్దమనస్సుతొ ఆలొచన పెట్టి మాకుకూడ కంప్యూటర్లను సాయంచేస్తె మేముకూడ నేర్చు కుంటామని,విద్యార్థులు అంటున్నారు. ప్రతిభగల విద్యార్థులు ఈబడిలోను ఉన్నారు. ఆవిషయాన్ని పెద్దలు గ్రహించాలని పిల్లలు తెలుపుతున్నారు. పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, వ్యాసరచన చిత్రలేఖనం, ఉపన్యాసపోటీలలొ మండలస్తాయిలొ గెలుపొందాము. కాటాపురం ప్రాథమిక పాఠశాలను పట్టించుకుని అభివృద్ధికి బాటలు వేయాలి ఏదైన అభివృద్ధిలోకి రావాలంటె పునాది గట్టిగా ఉండాలి కథా జనరల్ నాలెడ్జిపుస్తకాలను మాకకూడ ఇస్తె మేముకూడ నిరూపిస్తామని విద్యార్థులు అంటున్నారు. విద్యార్థుల విన్నపం కూడాసభబుగానె ఉంది.



## ఏటూర్‌నాగారం వార్త

## చెత్తా చెదారంతో దర్శనమిస్తున్న సైడ్ డ్రైనేజీలు

**దుర్గంధంతో ఇక్కట్లు పడుతున్న కాలనీవాసులు**
**పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** మండల కేంద్రంలోని మానసపల్లి కాలనీలో సైడ్ డ్రైనేజీలు చెత్తా చెదారంతో దర్శన మిస్తున్నాయి. డ్రైనేజీల్లో చెత్త చేదారంతో నీటినిల్వలతో దుర్గంధం వాసనవె దజల్లడంతో కాలనీ వాసులు ఇక్కట్లు పడుతున్నట్లు పలువురు కా ల నీ వా స్ు ల ు వాపోతున్నారు. నీటి నిల్వలతో దోమల వ్యాప్తి చెంది ఇబ్బందులకు గురవు తున్నట్లు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .పేరుకే మేజర్ గ్రామపంచాయతీ అయినా కాల్వల్లో ఎక్కడ చెత్తఅక్కడే పేరుకుపోయిఉంటుందని గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది పట్టించుకోవడంలేదని పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి .వెంటనే అధికారులు స్పందించి కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని పలువురు కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.



## చౌలం నర్సింగరావు మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు.

**ఇర్సవడ్ల వెంకన్న**



**మంగపేట జనవరి27, ప్రభాత వార్త** సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు సోదరుడు చౌలం నర్సింహారావు నిన్న ఆకస్మాత్మికంగా గుండెపోటు తో మృతి చెందగా ఈ రోజున వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంక న్నఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సంబశివారావు,సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి,యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు జంగం భాను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్, తుమ్మల ముఖర్జీ, కొమరం విష్ణు మూర్తి, పైయ్యావుల బాబురావు, ఎడ్ల నరేష్, కొమరం బాలయ్య, పైయ్యావుల నర్సింహారావ్,బొచ్చు వెంకన్న,జంగం ధావిద్ , వీర్ల జయకృష్ణ, భాద విరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

పరకాల జనవరి 27( ప్రభాత వార్త )

సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలాన్ని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. సోమవారం గీసుగొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో సోలార్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఇందుకోసం ఆర్థిక చేయూతను అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాల గ్రూపులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. సంగెం లో మినీ ఇండస్ట్రియల్ పార్క్ లో ఏర్పాటు చేసి తద్వారా మహిళా గ్రూప్ సభ్యులకు ట్రైనింగ్ ఇప్పించి, మార్కెటింగ్ నైపుణ్యాలు నేర్పించి, వారు తయారు చేసిన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా విక్రయించేందుకు తగుప్రణాళికలు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలోని అర్జీలకు సత్వర పరిష్కారం కలెక్టర్ ప్రావిణ్య

ప్రభాత వార్తా సుబేదారి:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను సంబంధిత



శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హ నుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యల పరిష్కరించాలని కోరుతూ 127 దరఖాస్తులు కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్ ,ఆర్డీవోలు రాథోడ్ రమేష్ , డాక్టర్ నారాయణ, డి ఆర్ డి ఓ మీనా శ్రీను సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరగా ఆన్లైన్లో నమోదు చేయాలి ..కలెక్టర్ ప్రావీణ్యం

ప్రభాతవార్త సుబేదారి:

ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ, భరోసా నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాల కొరకు ప్రజాపాలన గ్రామసభల లో వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తిచేసి ఆన్లైన్లో నమోదు చేయాలని హ నుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారుల ను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ నాలుగు పథకాలపై జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసాలో వ్యవసాయేతర భూములను గుర్తించకుండా ఏమైనా మిగిలి ఉన్నట్లయితే వాటిని త్వరగా నమోదు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని ,రేషన్ కార్డుల కొరకు మరియు కార్డులలో చేర్చడానికి మరియు తీసివేయడానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నమోదు చేయాలని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను కూడా త్వరగా పరిశీ లించి నమోదు చేయాలని ,ఏమైనా తప్పులు జరిగితే ఇప్పుడే సరిదిద్దాలని సూచించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డి ఆర్ డి ఓ మేరు శ్రీను, గృహ నిర్మాణ శాఖ అధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేక్ దగ్గర బైక్ స్కిడ్ అయి బాలుడికి తీవ్ర గాయాలు.

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు భార్యాభర్తలు ద్విచక్ర వాహనం తో వస్తున్న క్రమంలో వారితోపాటు జన్ను రితిక్ 9 సంవత్సరాలు సొంత గ్రామం దండే పెల్లి నివాసి కాగా వీరు మండల కేంద్రానికి వస్తున్న సమయంలో దారి మధ్యలో స్పీడ్ బ్రేక్ ఉన్నందున బైక్ స్కిడ్ అయి పడిపోగా బాలుడికి తీవ్ర గాయాలు కాగా భార్యాభర్తలు స్వల్ప గాయాలు కాగా స్థానికులు 108 ని పిలిపించి పైలెట్ ఆరూరి రాజు ఈఎంటి ఏ విద్యాసాగర్ సహాయంతో ఎంజిఎంకు తరలించారు. బాలుడు పరిస్థితి విషమంగా ఉన్నట్టు పైలెట్ రాజు తెలిపారు





## వాహనదారులు ఎలిమెంట్ ధరించుకొని వాహనాలు నడపాలి.... ఎస్సై ప్రవీణ్ కుమార్

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సై ప్రవీణ్ కుమార్ ఏర్పాటుచేసి న రోడ్డు భద్రతపై పోలీసులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో



భాగంగా మండల కేంద్రంలో ద్విచక్రవనదారులకు,ఆటో డ్రైవర్లకు స్థానికులకు ఎస్ ఐ ప్రవీణ్ కుమార్. ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూవాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది ఆటోడ్రైవర్లు వాహనదారులు పెద్దలు పాల్గొన్నారు..

## ఆదిత్య సూపర్ మార్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన మల్లంపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య సూపర్ మార్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించి వలువురి మన్ననలను పొందాలన్నారు. అనంతరం వారు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్నాయక్, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, ములుకల వినోద సాంబయ్య, ఎలకంటి విజయ్కుమార్, గందం నరేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## టిజీవో ల డైరీ ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య ..

ప్రభాతవార్త సుబేదారి:

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ 2025 డైరీ ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐఏఎస్ ఆవిష్కరించారు. సోమవారం సాయంత్ర టిజీవో భవన్లో జరిగిన కార్యక్రమంలో డైరీని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలులో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. సంక్షేమ ఫలాలను పేదలకు అందించడం కోసం చిత్తశుద్ధితో, సమన్వయంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు, హనుమకొండ జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో ఉంచేందుకు అధికారులందరి సహకారం అందించాలన్నారు. జిల్లాలోని అధికారులకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలియజేసారు. టిజీవో భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. టిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఉన్న పెద్ద సంఘం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అని అందులో అన్ని శాఖల అధికారులు ఉన్నారని, వారందరి సహకారం ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా కలెక్టర్ మార్గదర్శనం లో ప్రజలకు చేరవేసేందుకు టిజీవో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని తెలియజేసారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలోని అధికారులు ఏ ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు పూర్తిస్థాయిలో సహకరిస్తామని, నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అధ్యక్షులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్న కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య , అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస రావు గారు, జిల్లా ఆర్టీవో రమేష్ రాథోడ్ గారు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శీను, సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ బాధ్యులు కోలా రాజేష్, కిరణ్మయి, అస్నాల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యులు రఘుపతి రెడ్డి, చేతన్ రెడ్డిలు పాల్గొన్నారు.



## ప్రజా విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం చూపండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**బల్దియా ప్రధాన కార్యాలయం లో గ్రీవెన్స్ కార్యక్రమం....**

**ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ...**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

ప్రజా విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్



డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.1.ఇంజనీరింగ్....22 2.హెల్త్ సానిటేషన్.....13 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...04 4.టౌన్ ప్లానింగ్....42 5.మంచినీటి సరఫరా.......04 మొత్తం 85 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఆయా శాఖధిపతులతో చర్చించి విజ్ఞప్తులపై వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ,ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ బయాలజిస్ట్ మాధవ రెడ్డి , ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు కృష్ణ రెడ్డి ప్రసన్న రాణి పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి అర్హత పరీక్షకు పరిశీలించిన వరంగల్ సిపి

*వరంగల్ క్రైమ్, ప్రభాతవా ర్త*

హెడ్ కానిస్టేబుళ్లకు ఏ. ఎస్. ఐగా పదోన్నతికై మడికొండ పోలీస్ శిక్షణ



కేంద్రంలో ఏర్పాటు చేసిన అర్హత పరీక్షను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం పరిశీలించారు. భద్రాద్రి, కాళేశ్వరం జోన్ల పరిధిలో వివిధ పోలీస్ స్టేషనలలో విధులు నిర్వహిస్తున్న 108 సివిల్ హెడ్ కానిస్టేబుల్లకు అందజేసే ఏ. ఎస్. ఐ పదోన్నతికై సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో అర్హత పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరీక్షలో అర్హత సాధించిన హెడ్ కానిస్టేబుల్ కు ఖాళీలను ఏ. ఎస్ ఐ గా పదోన్నతి కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ ఈ సందర్భంగా శిక్షణార్థుల సౌకర్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బోధన బోర్డు లను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాల్గవ పటాలం కామాండెంట్ రాంప్రకాష్, అదనపు డీసీపీ రవి, వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్,కిషన్ పాల్గొన్నారు.

## విరాళాల సేకరణ భీమదేవరపల్లి

*జనవరి 27 ప్రభాతవార్త:*

చలో హైదరాబాద్ కార్యక్రమానికి దళిత సంఘ నాయకులు విరాళాల సేకరణ చేపట్టారు. సోమవారం రోజున ముల్కనూర్ దళిత సంఘ నాయకులు ఆధ్వర్యంలో వచ్చే నెల 7న హైదరాబాదులో జరిగే “లక్ష డప్పుల చప్పుళ్ళ“విజయవంతం చేయడానికి ఇంటింటికి తిరిగివిరాళాలు సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య మాడుగుల అశోక్ మాడుగుల గోపి ,ఎల్తూరి ప్రేమ రాజ్, కండె చిరంజీవి ,మాడుగుల తిరుపతి, స్వామి వేణు రాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు



## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

*ఐనవోలు,ప్రభాతవార్త*

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ



లక్ష్యమని వర్ధన్నపేట ఎ మ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలో అనారోగ్యానికి గురైై సీఎం సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న 41 మంది లబ్దిదారులకు నరసింహు లగూడెం గ్రామంలో సుమారు 11 లక్షల 34 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శంకర్ రెడ్డి,బుచ్చిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌ డ్, కొత్తూరు సునీల్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## అతివేగంగా వచ్చి లారీ డి వ్యక్తి మృతి......

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని సూరారం గ్రామానికి చెందిన బచ్చు రాజేశ్వరరావుతండ్రిపుల్లారావు అనే వ్యక్తి సూరా రము నివాసి కాగా తన వ్యవసాయ పనుల నిమిత్తం కోసం హుజురాబాద్ నుండి తిరిగి పనులను ముగించుకొని వస్తుండగా ప్రమాదవశాత్తు కొత్తులనడుమ గ్రామములో లారీ ఢీకొనగా మృతి చెందినట్లు తన భార్య పిటిషన్ లో పేర్కొన్నారు వారు తెలిపిన వివిరాల ప్రకారం తన భర్త బచ్చు రాజేశ్వరరావు తండ్రి పుల్లారావు 52 సంవత్సరాలు సూరారం గ్రామ నివాసి హుజూరాబాద్ నుండి తిరిగి వస్తున్న సమయములో లారీ నవంబర్ టీ ఎస్ 24 టీ ఏ 3645 గల లారీని నడుపుతున్న రఫిక్ అనే వ్యక్తి అజాగ్రత్త వల్ల నాభర్త బైక్ కు డి కొనగా ఆయన అక్కడి కక్కడే మృతి చెందార ని కోతులనడుమ నుండి బోయిని పెళ్లి దేవేందర్ రావు ఫోన్ చెయ్యగా నేను అనగా బచ్చు అరుణ అను నేను సాతురి ప్రహ్లాద రావు తో అక్కడికి చేరుకోగా మృతి చెందారని తన పిటిషన్లు పేర్కొంన్నారు.. మృతి చెందిన విషయాలపై న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు పిటిషన్ లో పేర్కొన్నారు మృతి చెందిన విషయాలపై స్థానిక పోలీసు అధికారి ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు .

### ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*జనవరి 27, ప్రభాతవార్త*

వరంగల్ కలెక్టరేట్ :సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజ లనుంచి ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 156 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యలపై 48 దరఖాస్తులు, డిఆర్డిఓ 15, జిడబ్ల్యూ ఎంసి 13, జడ్పీ సీఈవో 14 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పై న దరఖాస్తులు వచ్చి నట్లు పేర్కొన్నారు.






## మడికొండ ఠాణాను సందర్శించిన సిపి

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో హెడ్ కానిస్టేబుళ్ళ నుండి ఏ ఎస్సై లుగా అర్హత పరీక్షను పరిశీలించి తిరుగు



ప్రయాణంలో మడికొండ ఠాణా ను సందర్శించారు. హైదరాబాద్ హైవే రూట్ లో ఉన్న పోలీస్ స్టేషన్ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. ఠాణా ఆవరణలో పూల మొక్కలను పెంచడంను తిలకించారు. రిషిప్షన్ సెంటర్ పనితీరును పరిశీలించారు. అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలను ఇన్స్ పెక్టర్ పుల్యాల కిషన్ ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కారించి పోలీసుల పనితీరు సమర్థతను చాటాలన్నారు. మడికొండ పోలీస్ స్టేషన్ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఇన్స్ పెక్టర్ పుల్యాల కిషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## ప్రేరణ ఫౌండేషన్ ప్రతి నిధులకు ఉత్త మ సేవా అవార్డు

**కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న పెండ్లి ఉపేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి**

*వరంగల్ ప్రతినిధి ,ప్రభాతవా*

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ప్రకటించిన ఉత్తమ సేవ కేటగిరిలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తున్న వరంగల్ కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ప్రేరణ ఫౌండేషన్ కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. ఈ అవార్డును వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీలత రెడ్డిలు



అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రేరణ ఫౌండేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా లోని పలు గ్రామాలలో రాత్రి బడులు నిర్వహించి వయోజనులకు అక్షర జ్ఞానం కల్పిస్తూ మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉల్లాస్ పథకం అమలులో భాగంగా ప్రేరణ ఫౌండేషన్ చొరవ తీసుకొని ఈ కార్యక్రమము నిర్విరామంగా నిర్వహిస్తున్నందుకు ఫౌండేషన్ బాధ్యులు పెళ్లి ఉపేందర్ రెడ్డి కార్యదర్శి శ్రీలత రెడ్డి లను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## అనుమతి లేకుండా చెట్లు కొట్టివేసినందుకు జరిమానా.

**రూ.10 వేలు పెనాల్టీ విధింపు.....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

అనుమతి లేకుండా చెట్లు కొట్టేస్తున్న వారిపై అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు.సోమవారం బల్దియా కు చెందిన ఉద్యానవన శాఖ (హార్టికల్చర్)అధికారుల అనుమతి లేకుండా హన్మకొండ పరిధి 30 వ డివిజన్ బాల సముద్రం సైకిల్ పార్క్ యందు తబూబియా రోసియా చెట్టు ను కొట్టివేసినందుకు ఆ వ్యక్తికి కమిషనర్ ఆదేశాల మేరకు రూ.10 వేలు పెనాల్టీ విధించినట్లు హార్టికల్చర్ అధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భగా హెచ్ ఓ మాట్లాడుతూ బల్దియా పరిధి లో చెట్లను నరకాలంటే సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరని ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను కొట్టివేస్తే (నరికివేయడం చేస్తే) పెనాల్టీ విధించడం జరుగుతుందని నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే ఎవరిని ఉపేక్షించేది లేదని మున్సిపల్ చట్టం 2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ అసిస్టెంట్లు అశ్విని ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.ఈసందర్భంగా వివిధసమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాల



న్నారు.అదేవిధంగా ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా సత్వరమే పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 42దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికై అన్నిమండలాల సంబంధిత తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి అలసత్వం తగదని, పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ జనగామశాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు

జనగామ టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :

ఏబీవీపీ జనగామశాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలను పట్టణంలోని ప్రెస్టన్‌గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ క్రీడోత్సవాలలో ముఖ్యఅతిథిగా వరంగల్ విభాగ్ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని నలుమూలలుగా ఈ యొక్క క్రీడోత్సవాలను ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా క్రీడోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. అన్ని జిల్లాలలో, మండలకేంద్రాలలో కూడా విద్యార్థులను, యువత క్రీడాలలో పాల్గొనేలా చేస్తున్నామన్నారు. విద్యార్థి యువత అంతా కూడా మత్తుకు బానిసలై వారి యొక్క జీవితాలను ఆగం చేసుకుంటున్నారన్నారు. క్రీడలపై ఆసక్తి చూపడంవల్ల విద్యార్థులు, యువత మత్తుకు అలవాటు కాకుండా ఉంటారన్నారు. అనంతరం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ మాట్లాడుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని పలుమండలాలలో క్రీడోత్సవాలు మొదలు పెట్టమన్నారు. సోమవారం స్థానిక జనగామలోని వివిధ డిగ్రీ, ఇంటర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో ఈ క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్నామన్నారు. విద్యార్థులు అంతా కూడా ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ రాజు, జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమర్ మహేందర్, గణేష్, నితీష్, సాయి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## దొంగ ఓట్ల పల్లా ఖబర్దార్..

### - పార్టీచేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే గొడవసృష్టించారు

### - ప్రజలే నిన్ను అడ్డుకునే రోజులు వస్తాయ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజల్లో కాంగ్రెస్‌పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక తన అనుచరులతో వచ్చి కావాలని దొంగ ఓట్ల ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గొడవ సృష్టించారని జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, మండల అధ్యక్షులు లింగాల





నర్సి రెడ్డి విమర్శించారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, మండలఅధ్యక్షులు లింగాలనర్సిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం చెప్పట్టిన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మఇల్లు సంక్షేమపథకాలను లబ్ధిదారులకు అందించే క్రమంలో జనగామ మండలం ఎర్రగుంటతండాలో ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు నియామక పత్రాలు అందించే క్రమంలో జనగామ నియోజకవర్గ దొంగ ఓట్ల ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక తనఅనుచరులతో వచ్చి కావాలని గొడవ సృష్టించారని విమర్శించారు. సభ ప్రారంభానికి ముందే స్టేజి మీదికిఎక్కి తనతో వచ్చిన అనుచరులతో కావాలని గొడవ సృష్టించిన పల్లారాజేశ్వర్‌రెడ్డి ఒక ఎమ్మెల్యేగా ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేక దాని అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే జనగామ నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా తిరగకుండా ప్రజలే నిన్ను అడ్డుకునే రోజులు వస్తాయన్నారు. నిన్న జరిగిన గొడవలో తన అనుచరులకు మద్యం తాగిచ్చి కావాలని గొడవ సృష్టించారని ఆరోపించారు. ఇలాగే అభివృద్ధికి అడ్డుపడితే గ్రామాలలో తిరగకుండా ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దూడలసిద్ధయ్య గౌడ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గణిపాక మహేందర్, గుండా శ్రీధర్‌రెడ్డి, మెరుగు బాలరాజు, సాదం జంపన్న, మాజీ ఎంపీటీసీ జగదీష్ , నామాలశ్రీనివాస్, కట్ట కృష్ణభిక్షపతి, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు మారబోయిన ప్రకాష్ బాల్నేసత్యనారాయణ, తుపాకులరాములు, జనార్ధన్ చామకూర చిరంజీవి ,బృంగి భాస్కర్, యాదగిరి, నిమ్మల కొమురయ్య, బనుకప్రభాకర్, పట్టణ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, కదారు ప్రవీణ్, గడ్డంనరసయ్య, విజయ్, వెంకన్న, మిద్దపాక స్టాలిన్, అజమ్, నరేందర్‌రెడ్డి సంజీవరెడ్డి భూష పర్వతాలు, ముజ్జు, ఉల్లెంగులా శ్రీను, గుగులోతు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించే ఉపాధ్యాయులు అవసరం

బచ్చన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా పనిచేస్తున్న ఎస్.బి.లక్ష్మీనరసమ్మ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించే ఉద్దేశంతో రూ.5వేలవిలువ కలిగిన బహుమతులను అందజేశారు. ఇకమీదట కూడా ఇదేవిధంగా సహాయ సహకారాలు విద్యార్థులకు ఉంటాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను అన్నిరంగాలలో ప్రోత్సహించే ఉపాధ్యాయుల అవసరం ఈ సమాజానికి ఉందని ఉపాధ్యాయురాలికి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల పిడి జ్యోతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

జనగామ టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :

జనగామ మున్సిపల్ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల అదనపు బాధ్యతలను



ప్రత్యేక అధికారులకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో జనగామ పురపాలిక ప్రత్యేకాధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సోమవారం మునిసిపల్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్, పురపాలిక ప్రత్యేకాధికారి, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల

జనగామ టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :

ఎంఎల్‌హెచ్‌పిఈ కాంట్రాక్టు పోస్టుల మెరిట్, ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదలైనట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా కార్యాలయములో ఎం.ఎల్.హెచ్.పి.09పోస్టులు (నోటిఫికేషన్ 2/2024, తేది 11.12.2024) కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి 19 డిసెంబరు, 2024 రోజు వరకు స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన మెరిట్, ఎంపికైన అభ్యర్థుల జాబితాలను జనగామ జిల్లా అధికారిక వెబ్సైట్‌లో, జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో నోటీస్‌బోర్డ్ నందు ఏర్పాటుచేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో వ్యక్తిగతంగా ఈనెల 30రోజున మధ్యాహ్నం 2.30గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జనగామ కార్యాలయము నందు హాజరు కాగలరని ప్రకటన ద్వారా కోరారు.

## ఉపన్యాస పోటీలో ప్రథమస్థానంలో తుమ్మబాల విద్యార్థిని

బచ్చన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త :

ఓటర్స్‌డే సందర్భంగా కలెక్టర్ ఆదేశానుసారంగా డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ అనే అంశంపై నిర్వహించిన మండలస్థాయి వక్తృత్వ (ఉపన్యాస) పోటీలలో తుమ్మబాల పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థిని వై.యశస్విని(నక్కవాని గూడెం) ప్రథమ స్థానంలో నిలిచి కలెక్టర్ చేతులమీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల హెచ్.ఎం వై.బాలరెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్.అశోక్, సిహెచ్. భాస్కరాచారి, శాంతా, ఫర్హానా, సిస్టర్ ఆరతి ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా తిరుగుబాటు తప్పదు...
## స్పష్టత లేని కాంగ్రెస్ పాలన
### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త*

వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి 400 రోజులు దాటిన ఇప్పటికి సంక్షేమ పథకాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుపైన తీసుకుంటున్న అస్పష్టమైన విధానాలతో అధికారులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ప్రజలలో ఉద్యోగుల పట్ల గౌరవం



తగ్గిపోతుందన్నారు. కేవలం ఒక్క శాతం ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు ప్రారంభించి 99 శాతం మంది తెలంగాణ ప్రజలకు నిరాశపరిచిన రేవంత్ సర్కార్‌కు ప్రజలు బుద్ధి చెప్తాపన్నారు. మండలానికి ఒక చిన్న గ్రామానికి ఎంచుకొని అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే పద్దతిలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. మీరు ప్రారంభించిన పథకాల అమలు పట్ల ప్రజల్లో విశ్వాసం లేదన్నారు. జనవరి 26 నుండి 4 పథకాలు తెలంగాణ ప్రజలందరికి అందిస్తామని చెప్పి నేడు మాట మార్చింది. ఫిబ్రవరి మొదటి వారం నుండి మార్చి 31 వరకు అమలు చేస్తామని చెప్పడంలో తెలంగాణ ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. గ్రామ సభలలో లబ్ధిదారులను తేల్చి అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి గ్రామ సభలు పూర్తి చేసుకున్న తర్వాత ఒక శాతం ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. రేవంత్ సర్కారు ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. ముఖ్యంగా రైతులకు రుణమాఫీ 30 శాతం మాత్రమే చేసింది బోనస్ పది శాతం కన్నా ఎక్కువ చెల్లించలేదు. రైతు భరోసాపై మాటతప్పింది రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లిస్తానని రైతులను మోసం చేసిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలను దగా చేసింది, కౌలు రైతులకు రైతు భరోసాలో స్థానం లేకుండా చేసింది. గ్రామ సభలో ప్రజలు చూపించిన నిరసన ప్రారంభం మాత్రమే భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అన్ని గ్రామాలలో అమలు చేయకపోతే గెలిచిన ఎమ్మెల్యేలు గ్రామాలలో తిరగలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయినా ఒక్క శాతం సంక్షేమ పథకాలను కూడా అమలు చేయలేదు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. మహిళలు, రైతులు నిరుద్యోగులు, యువకులు, ఉద్యోగులు ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు అందించాలని లేనిచో ప్రభుత్వం భవిష్యత్తులో తీవ్ర నిరసనను ఎదుర్కోబోతుందన్నారు.

## నేషనల్ కస్యూమర్ రైట్స్ కమిషన్ వరంగల్ జిల్లా చైర్మన్‌గా గనిపాక చరణ్ నియామకం

*నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త*

నేషనల్ కస్యూమర్ రైట్స్ కమిషన్ వరంగల్ జిల్లా చైర్మన్‌గా గురిజాల గ్రామానికి చెందిన గనిపాక చరణ్‌ను నియామకమయ్యారు. హైదరాబాద్ పట్టణంలోని ఉప్పల్ శిల్పరామం నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో అవర్నెస్ కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఫౌండేషన్ అండర్ చైర్మన్ ఎంపీఎల్ నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్లు బునేడు బాలరాజు, డా. భాస్కర్‌పవార్‌ల చేతుల మీదుగా వరంగల్ జిల్లా చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. గత 15 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో చేస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలు, ప్రచారాలు అవగాహన సదస్సులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పలు సేవా కార్యక్రమాలు సేవలందిస్తున్న గణిపాక చరణ్‌కు వరంగల్ జిల్లా చైర్మన్‌గా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు చట్టపరమైన హక్కులపై అవగాహన లేక అనేక మంది నష్టపోతున్నారని నాణ్యత లేని వస్తువులపై అవగాహన కల్పించి వారికి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.



## మహిళలు సాధికారత సాధించాలి

*నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త*

మహిళలు సాధికారత సాధించినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ఎస్‌బిఐ మేనేజర్ రమేష్ అన్నారు. సోమవారం ప్రతిభ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఉచిత మగ్గం, టైలరింగ్ నేర్చుకునే




మహిళలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిపిన ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబనతో పాటు మహిళా సాధికారతతో కూడా మహిళలు ఎదిగి పోతున్నారని, అట్లే మనం ఆరోగ్యంగా ఉండాలంటే మనకు నిత్య కృత్యాల్లో భాగంగా ఏదో ఒక ఆట ఆడాల్సిందేనని, పోటీలు కూడా అవసరమే అని అన్నారు. నేటి స్త్రీలు పొదుపు, వ్యాపార పెట్టుబడికి సహాయం పొందడం తిరిగి చెల్లించడంతో ఆర్థిక ప్రగతి పెరిగి సమాజంలో పేదరికం నిర్మూలించడంతో కుటుంబాలు, గ్రామాలు, రాష్ట్రాలు, దేశం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని అన్నారు. ప్రతిభ, ఎఫ్ఎంఎం సేవా సంస్థలు అందించే ఉచిత నైపుణ్య శిక్షణతో ఉపాధి పొంది కుటుంబ పోషణలో పురుషులతో సమానంగా స్త్రీలు ఎదిగి పోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కంజ్యూమర్ ఫోరం ఉపాధ్యక్షుడు ఠాకూర్ రతన్‌సింగ్, హనుమకొండ విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాసు, సర్వేశం, శ్రీనివాస్‌రెడ్డి, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం, అసిస్టెంట్ సీడీపీవో ఫిజికల్ డైరెక్టర్ నాడెం సాంబయ్య, ట్రైనర్లు నాడెం లక్కి, గిరగాని శ్వేత, అనిత, కొయ్యడి సరళ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

*దుగ్గొండి, జనవరి 27, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు



దూర ప్రాంతాలకు వెళ్లి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ దావఖానలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సీహెచ్‌వో సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, మూర్తి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు కత్తి సరస్వతి, సునిత, బుజ్జమ్మ, ప్రభావతి, కోమల, రజిత, ఆశాలు, సునిత, జయశ్రీ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## సీపీఎస్ రద్దు పరిచి పాత పెన్షన్ అమలు చేయాలి

*దుగ్గొండి, జనవరి 27, ప్రభాతవార్త*

సిపిఎస్ రద్దు పరిచి నేరుగా పాతపెన్షన్ విధానం అమలు చేయాలని పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో సోమవారం విరామం సమయంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి సీనియర్ అసిస్టెంట్



సునితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టియుటిఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోలోజు బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 01-04-2025 నుంచి ప్రవేశపెడుతున్న ఏకీకృత పెన్షన్ స్కీమ్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 01-09-2024న ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ సీపీఎస్‌ను రద్దు చేసి నేరుగా పాతపెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. భద్రత లేని సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైస్‌డు పెన్షన్ రూల్స్ ప్రకారం పాతన పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి వాంకుటోతు వీరన్న, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అహ్మద్‌పాషా, జిల్లా కార్యదర్శి కిరణ్, ఉపాధ్యాయులు ఐలయ్య, ఉద్యోగులు మధు, శత్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటకు సోలర్‌పవర్ ప్రాజెక్టును మంజూరి చేయాలి

*దుగ్గొండి, జనవరి 27, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేటకు సోలర్ పవర్ ప్రాజెక్టును మంజూరి చేయాలని తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సోలర్ పవర్ ప్రాజెక్టుకు అనుగుణంగా మౌళిక వసతులు అన్ని ఉన్నాయన్నారు. తిమ్మంపేటకు సోలర్ పవర్ ప్రాజెక్టు మంజూరి చేస్తే గ్రామంలో నిరుద్యోగులకు ఉపాధికల్పన మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దొనపాటి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేకాటాడుతున్న నలుగురి వ్యక్తులపై కేసు నమోదు

*ఖానాపురం, జనవరి 27, ప్రభాతవార్త*

పేకాట ఆడుతున్న నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఖానాపురం ఎస్ఐ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అశోక్‌నగర్ డ్యామ్ వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారం ప్రకారం వెళ్లగా అక్కడ పేకాట ఆడుతున్న నర్సంపేటకు చెందిన లక్క శ్రీధర్, ఆరెపల్లి రవి, పొన్నం శ్రీను, అన్న ఏకాంబరం, వద్ద నుండి రూ. 23570 నగదును, ఐదు సెల్‌ఫోన్స్, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలి

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రభుత్వ నిబంధనలో ప్రకారం జిల్లాలో స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ తెలంగాణ ఆదేశానుసారం పిసిపిఎన్డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు.



జిల్లాలో స్కానింగ్ సెంటర్లను నిబంధనల మేరకు నిర్వహించాలని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్లను తనిఖీల్లో గుర్తించిన ఫార్మ్ ఆఫ్ ఆడిటర్లను స్కానింగ్ సెంటర్ల వివరాలపై చర్చించారు. నిబంధనలను విస్మరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అబార్షన్లు జరిగే ఆసుపత్రులు,స్కానింగ్ సెంటర్లపై నిగా పెట్టాలని తెలిపారు ప్రతినెల విధిగా ఎం టి పి వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి గైనకాలజిస్ట్ లు, పీడియాట్రిషన్, సోషల్ వర్కర్లు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# గాంధీనగర్ యువకునికి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా ఉద్యోగం

గణపురం జనవరి 27 ప్రభాతవార్త



గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన కూతురు. సాయి సుజీత్ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం సాధించాడు. బీటెక్ సివిల్ చదివిన సాయి సుజిత్. అసిస్టెంట్ ఇంజనీరింగ్ పరీక్షలు. 2022 లో పరీక్షలు రాయగా అందులో మంచి మార్కులతో పాస్ అయ్యాడు. దీంతో. జె .టి ఓ. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించాడు. గాంధీనగర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి. పిఎంపీ ఎథిక్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కూతురు రమణ. స్వాతి ల కుమారుడు సాయి సుజిత్ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్థులు ఉపాధ్యాయులు ఆర్ఎంపి పీఎంపీ. వైద్యులు అభినందించారు.

# మస్జిద్ ఏ ఫాతిమ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

గణపురం జనవరి 27 ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రానికి చెందిన వోల్వో డ్రైవర్ అన్వర్ పాషా ఇటీవల ఓసి త్రీ లో జరిగిన ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబానికి సోమవారం మండల కేంద్రంలోని మజీద్ ఏ ఫాతిమా నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రూ.31,000 వేల ఆర్థిక సహాయాన్ని అన్వర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం అన్వర్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కమిటి అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్ రజాక్, కోశాధికారి ఇంకిషాఫ్ అలి, ఉపాధ్యక్షులు సైదుల్ పాషా , షేక్ జాని, సభ్యులు షేక్ ఇబ్రహీం, ఎండి అయ్యూబ్ షేక్ యాకూబ్ లు పాల్గొన్నారు.

# మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఎమ్మార్పీఎస్ నేతల హర్షం

గణపురం జనవరి 27 ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఎమ్మార్పీఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో బాణసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ కు ఎప్పుడో పద్మశ్రీ అవార్డు ఇవ్వాల్సి ఉందనిఆయన చేసిన ప్రజా ఉద్యమాలు ఆరోగ్యశ్రీ వికలాంగుల పింఛను రైతుల కోసం ధర్నాలు చేసిన గొప్ప ప్రజా నాయకుడని గుర్తు చేశారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ తిక్క సంపత్ సోన్నాయిల వెంకటేష్ కుక్క ముడి లింగయ్య కొంపెల్లి సాంబయ్య సామర్ల సంపత్ పెండ్యాల తిరుపతి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ మందులు అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

టేకుమట్ల జనవరి 27 ప్రభాత వార్త

టేకుమట్ల మండలంలోని మందలోరి పల్లె గ్రామంలో నకిలీ మందులు అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు టేకుమట్ల ఎస్సై సుధాకర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే ఈ నెల జనవరి 26న నల్లగొండ జిల్లాకు టేకుమట్ల కు చెందిన. బొంగు శ్రీలత ( శ్రీను అను వ్యక్తి అరుణమే నీమ్ ఆయిల్ బయో ప్రొడక్ట్ అనే మందు మిర్చి పంటకు ఈ మందు వాడినట్లయితే క్రిమి కీటకాలు నశిస్తాయని చెప్పి ప్రజలను మోసం చేస్తున్న క్రమంలో టేకుమట్ల మండల వ్యవసాయ అధికారి మెరుగు కళ్యాణికి తెలియగా అక్కడ చేరుకొని పరిశీలన చేయగా నకిలీ మందులు అమ్ముతున్నాయని తేలింది. కాగా సదర్ మైలపై టేకుమట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా టేకుమట్ల ఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ఎవరైనా అమాయకపు రైతులను మోసం చేసి వారికి నష్టం వాటిల్లే విధంగా చేసినట్లయితే అటువంటి వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# మాజీ కౌన్సిలర్‌కు గ్రామస్తుల ఘన సన్మానం

భూపాలపల్లి రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అనునిత్యం ప్రజల వెంట ఉంటూ అందరితో కలిసి మెలిసి గత రెండు పర్యాయాలుగా కౌన్సిలర్ గా గెలుస్తూ వార్డు ను అన్ని విధాల అభివృద్ధి చేస్తూ కౌన్సిలర్ గా పదవి విరమణ చేసిన దార పూలమ్మ పోశయ్య ను మరియు మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య యాదవ్ ను జంగేడు గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు.. మాజి కౌన్సిలర్ పూలమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో గత పది సంవత్సరాలుగా వార్డు కౌన్సిలర్ గా గెలిపించినందుకు జంగేడు గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని మరో ఏ అవకాశం వచ్చినా జంగేడు గ్రామ ప్రజల రుణం తీర్చుకోవడానికి ముందు ఉంటానని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జంగేడు మాజీ ఎంపిటిసి కొలిపాక రవి, వ్యాపారస్తులు దుబాసి శివ శంకర్, కొమురవెల్లి సత్యనారాయణ,కటూకోజుల ప్రవీణ్, అటుకపురం శ్రీనివాస్,యూత్ సభ్యులు భయగాని క్రాంతి, కుమార్ , దొంగల శంకర్ , దొంగల రమేష్, విద్యాసాగర్, శివకృష్ణ, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### రూ. 386 లక్షల తో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

రేగొండ, జనవరి 27 ప్రభాతవార్త :



రాష్ట్రంలో నే భూపాలపల్లి నియోజక వర్గాన్ని ఒక మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దు తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గోరి కొత్తపల్లి మండలం నిజాం పల్లి గ్రామం నుండి గాంధీనగర్ గ్రామం వరకు రూ. 240 లక్షల నిధులతో మంజూరైన బీటీ రోడ్డుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తపల్లి నుండి గాంధీనగర్ వరకు రూ. 146 లక్షల నిధులతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యానపరిస్తున్నామని అన్నారు. గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందినప్పుడే ప్రజల జీవనశైలు మారుతుందని అన్నారు. నాణ్యతతో కూడిన రోడ్లను త్వరితగతిన చేయాలని కాంట్రాక్టర్ కు, అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పున్నం రవి, సూరం వీరేందర్, సుదరబోయిన ఓం ప్రకాష్, చిగురు మామిడి కుమారస్వామి, కాడపాక రవి, మేకల బిక్షపతి, సూరం రవీందర్, చిగురు మామిడి రాజు, సుదర్శన్, రమేష్, రవి, మల్లయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా లారీ డ్రైవర్ మృతి

భూపాలపల్లి క్రైమ్, జనవరి 27, ప్రభాత వార్త:



రాత్రి తన ఇంట్లోనే నిద్రించి ఉదయం లేచేసరికి నోటి నుండి నురుగులు కారుతూ తన కుమారుడు చనిపోయి ఉన్నాడని మృతుడి తల్లి సోమవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. భూపాలపల్లి పట్టణ సిఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాసింపల్లి గ్రామానికి చెందిన కందుల సురేష్ (37) లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు మృతుడి భార్యపై అనుమానం కలదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# కౌన్సిలర్స్ కు పదవి విరమణ సన్మాన సభ

## భమాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్,జనవరి27,ప్రభాతవార్త :



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కటుకం జనార్ధన్ పటేల్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు ఐదు సంవత్సరాలు పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా కౌన్సిలర్ కి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరైనారు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపల్ పట్టణ ప్రజలు కౌన్సిలర్ గా గెలిపించారు వాటిల్లో ఉన్న సమస్యలను మాకు సాధ్యమైనంత మేరకు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినాము సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు స్మశాన వాటికలకు అభివృద్ధి పనులకు నిధులు తీసుకొచ్చి వార్డులను అభివృద్ధి చేశాం ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటాము అని అన్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిపించడం జరిగింది మీరు అనేక అభివృద్ధి పనులు చేసి మా పేర్లు నిలబెట్టారు పదవులు అనేవి శాశ్వతం కాదు పదవులు ఉన్నాం లేకున్నా ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ భూపాలపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకట రాణి సిద్దు మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ మాజీ కౌన్సిలర్లు తాజా మాజీ కౌన్సిలర్సు ఆకుదారి మమత ఎడ్ల మోనిక మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు బద్దిసమయ్య కవిత జుమ్మలాల్ మంగళపల్లి తిరుపతి ధార పూలమ్మ పోశయ్య,ముంజంపల్లి మురళి నాగుల శిరీష దేవేందర్ రెడ్డి రవి మేకల రజిత ,దొంగల ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందించి సత్యసాయి హాస్పిటల్ తనిఖీ

**-జిల్లా వైద్యాధికారి మురళీధర్**

*మహబూబాబాద్,జనవరి27*

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని శ్రీసత్యసాయి హాస్పిటల్ వైద్యుడు, సిబ్బంది ఆదివారం ఆసుపత్రికి వచ్చిన రోగులపై దౌర్జాన్యానికి దిగి దాడికి పాల్పడడంతో విషయాన్ని వార్త దినపత్రికలో ప్రచురించగా స్పందించిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ సోమవారం శ్రీసత్యసాయి హాస్పిటల్‌లో తనిఖీలు చేపట్టారు. ఆసుపత్రిలో ధరల పట్టిక లేకపోవడం, ఆసుపత్రి పరిసరాలు



అపరిశుభ్రంగా ఉండడంపై ఆసుపత్రి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు ఆసుపత్రికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిలో ధరల పట్టిక ప్రదర్శించాలని, సిబ్బందికి సంబందించిన అర్హత సర్టిఫికెట్‌లను తనిఖీ అధికారులకు సూపించాలని, ఈ తనిఖీల్లో డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, కె.వి రాజు, సబ్‌యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

**-పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు బద్రినారాయణ**

*మహబూబాబాద్ రూరల్,జనవరి27,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. సోమవారం డిప్యూటి తహాశీల్దారుకు మెమోరండం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎస్, యుపిఎస్ విదానాన్ని రద్దు చేసి ఉద్యోగ ఉపాద్యాయులందరికి గత ఎన్నికల్లో ఇచ్చిన మెనిఫెస్టో ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ రద్దు అయి ఒపిఎస్ సాదించే వరకు పిఆర్‌టియు ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు. ఉద్యోగ ఉపాద్యాయులకు నష్టం కలిగించే చట్టాలు తీసుకొస్తే పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య రామోజినాయక్, సుజాత, గీత, నాగరాజు, కౌసల్య, విజయ్, మధు, శంకర్, బోజన్‌నాయక్, సత్య శంకర్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, బాలు, విజయ్, ఖలీమ్, పరమాత్మచారి, రోష, కృష్ణ, రమాదేవి, మమత, హైమావతి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*బయ్యారం,జనవరి27,ప్రభాతవార్త:*



టిజి ఎటిఎఫ్ క్యాలెండర్‌ను బయ్యారం మండల ఎంఈవో దేవేంద్రచారి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గీతపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి వట్టం వెంకటనారాయణ, రాష్ట్ర కార్యదర్శి వాసం నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు సిద్దబోయిన బిక్షం, పూనెం వెంకటేశ్వర్లు, మాడె రామకృష్ణ, చుంచు రవీందర్, లక్ష్మినారాయణ, భాస్కరరావు, కొప్పుల ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## పాకాల ఏటిలో ముసళ్ల కలకలం

*బయ్యారం,జనవరి27,ప్రభాతవార్త:*

బయ్యారం మండలకేంద్రానికి సమీపంలో బయ్యారం-కొరవి మండల సరిహద్దు ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారి పాకాల ఏరు బ్రిడ్జి కింద నీటిలో రెండు ముసళ్లు తెచ్చాడుతూ కనిపించినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై సరిహద్దు గ్రామ ప్రజలు నీటిలో చేపలు పట్టేందుకు గాని, పవువులను తీసుకెళ్లేవారు నీటిలో దిగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతున్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

**-కాంగ్రెస్ జిల్లా నాయకులు నూకల శ్రీరంగారెడ్డి**

*మరిపెడ,జనవరి27,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త యుద్ద సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల శ్రీరంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎడ్జెర్ల గ్రామంలో వివిధ పార్టీల నుండి సుమారు వందకు పైగా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మహావృక్షం లాగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు గోపి, మధుసూదన్, అర్వపల్లి, బిక్షం, అనూష, వెంకన్న పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్ దగ్ధమైన సామాగ్రి

*గార్ల, జనవరి27 ప్రభాతవార్త:*



ఇంట్లో ఎవరులేని సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ సంభవించి ఇంట్లో సామాగ్రి దగ్ధమైన సంఘటన మండల కేంద్రంలో సోమవారం జరిగింది. స్థానికులు, బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం రోడ్డులోని బత్తుల వెంకన్న తన భార్యతో కలిసి రోజులాగే మిర్చితోటలో కూలి పనులకు వెళ్ళడం జరిగింది. ఇంట్లో నుండి పొగలు రావడాన్ని చుట్టుప్రక్కల వారు గమనించి ఆందోళనలకు గురై సంబందిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా విద్యుత్ సరఫరాను నిలివేశారు. కొద్దిసేపటికి మంటలు అదుపులోకి రాకపోవడంతో డోర్నకల్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అఇందించి, వచ్చేలోగా చుట్టు పరిసరాల ప్రజలు మంటలను ఆర్పడం జరిగింది. షాట్‌సర్క్యూట్‌తో ఇంట్లోని రిఫ్రిజియెటర్‌తో పాటు విలువైన సామాగ్రి దగ్గమైనాయని, సుమారు లక్ష రూపాయల వరకు నష్టవాటిల్లిందని తెలిపారు. తహశీల్దార్ రవీందర్, విద్యుత్ ఏఈ మహేందర్‌బాబు షాట్‌సర్క్యూట్‌కు గురైన ఇంటిని సందర్శించి పరిశీలించారు.

## ఆర్ట్సకళాశాల అధ్యాపకురాలుకు ఉత్తమ అవార్డు !

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీదేవికి గణతంత్రదినోత్సవ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా ప్రశంసపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సోమవారం కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి డాక్టర్ శ్రీదేవిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అనేక సాంస్కృతిక సామాజిక, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ శుభ్రత వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ మేరకు డాక్టర్ శ్రీదేవిని కళాశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు అభినందించారు.

## చర్లపల్లి సిసిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

*బయ్యారం,జనవరి27,ప్రభాతవార్త:*



బయ్యారం మండలం చర్లపల్లి గ్రామపంచాయతీలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి సోమవారం ఎన్‌జిఆర్ ఈజిఎస్ నిధుల నుండి రూ.4లక్షలతో 104మీటర్ల సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. తిరుమల ప్రభాకర్‌రెడ్డి, చెరుకుపల్లి నర్సయ్య, రావుల సందీప్, ఏనుగుల రాకేష్, జిల్లా యూత్ అధ్యక్షులు సురేష్, కారం మల్లయ్య, సారయ్య, నాయకులు పాల్గొన్నారు.

## దొంగలను పట్టుకొని రిమాండ్‌కు తరలించిన ఎస్సై తిరుపతి

*బయ్యారం,జనవరి27,ప్రభాతవార్త:*



బయ్యారం మండలంలోని చోక్లతండాలో ఆంజనేయస్వామి ఆలయంలో భక్తి పాటలకు ఉపయోగించిన ఆంప్లిఫైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని స్థానికుడు రమేష్ పిరాయదు మేరకు బయ్యారం ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా సోమవారం ఉదయం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఆంప్లిఫైర్ తీసుకొని వెళ్తుండగా వారిని ఆపి విచారించగా చోక్లతండాలో దొంగతనం చేసి బయ్యారంలో ఎవరికైనా విక్రయించేందుకు వెళ్తున్నట్లు నిందితులు జగిని తండాకు చెందిన అజ్మీర వీరన్న, బాలాజిపేటకు చెందిన ధరావత్ ప్రవీణ్‌లు తెలిపారు. గతంలోనూ వారు ఉప్పలపాడు హైస్కూల్లో టివి దొంగలించి హైద్రాబాద్‌లో విక్రయించినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద ఉన్న ఆంప్లిఫైర్‌ను, ద్విచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా బయ్యారం ఎస్సై తిరుపతి, సిబ్బంది మోహన్, వెంకటేశ్వర్లు, బాబులను సిఐ రవికుమార్ అభినందించారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ చోరి

*బయ్యారం,జనవరి27,ప్రభాతవార్త:*

మండలంలోని భీమ్లతండా పంచాయతీ పరిధిలో రైతుల పంట పొలాలకు విద్యుత్ లైన్ అమర్చే క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ అధికారులు గత రెండు రోజుల క్రితం తెచ్చి నిర్మాణ పనులు చేస్తుండగా ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ద్వంసం చేసి దానిలోని కాపర్ వైర్‌ను చోరిచేసి దొంగలించినట్లు రైతులు సోమవారం తెలిపారు. దీంతో విద్యుత్‌శాఖకు రూ.2లక్షల ఆర్ధిక నష్టం వాటిల్లినట్లు సమాచారం. నోటి దగ్గరకు వచ్చిన పంటకు నీటి సౌకర్యం కల్పించేందుకు రైతులు చేసిన ప్రయత్నం దొంగల వల్ల నష్టంచేకూరింది. కావాలనే అక్కడి రైతులకు పడని వారు చేశారా, లేక దొంగలు చేశారా అనేది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.



# పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

తొర్రూరు,జనవరి 27,ప్రభాతవార్త,

సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు కక్ర శ్రీనివాస్‌రెడ్డి (కెఎస్‌ఆర్) విమర్శించారు. సోమవారం మండలంలోని కంటాపాలెం గ్రామంలో బూత్ కమిటీ అధ్యక్షుడు గోనే మహేష్ మాతృమూర్తి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన అంటూ సొంత డబ్బా కొట్టుకుంటూ ప్రజలను ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో ప్రజలను వంచిస్తున్నదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటూ గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి హడావుడి చేసి ప్రజలను తమ వైపు తిప్పుకోవాలని చూసిన రేవంత్ సర్కారు ప్లాన్ అట్టర్ ఫ్లాప్ అయిందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ కుట్రలను తిప్పి కొటారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పై తిరుగుబాటు బావుటా ఎగురవేసి



ఎక్కడిక్కడ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాలను నతిలదీశారని తెలిపారు. జనవరి 26 అర్ధరాత్రి 12 గంటల తరువాత రాష్ట్ర వ్యాప్తంగా భూమి ఉన్న ప్రతీ రైతుకు డబ్బులు వేస్తామని మాయమాటలు చెప్పి, ఏ ఒక్క రైతుకు కూడా డబ్బులు రాలేదని, ప్రధాని నరేంద్ర మోడీ హామి ఇవ్వకున్న రైతులందరికీ కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా ఆరు వేల రూపాయలు అందిస్తూ రైతులకు అండగా ఉంటున్నారని, ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి కొద్ది కాలంలోనే కుప్పకూలి పోవడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, మండల ప్రధాన కార్యదర్శులు వేవరకొండ విష్ణు, కొండ యాకన్న, మైనారిటీ మోర్చా, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి భషీర్, గుండా సురేష్, కంఠాయపాలెం గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు మార్క సందీప్, బండి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కాలేజీ కన్వీనర్ నూకల నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ, గంధం రాజు జక్కల సందీప్, వీరాచారి, రాము తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## న్యూడెమక్రసి పార్టీలోకి పలు కుటుంబాలు చేరిక

గార్ల, జనవరి27 (ప్రభాతవార్త):

మండల పరిధి మద్దివంచ గ్రామపంచాయితీ కొత్తతండాకు చెందిన పలు కుటుంబాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి పార్టీలోకి చేరినట్లు పార్టీ తెలిపింది. ఆదివారం రాత్రి మండల పరిధి మద్దివంచ గ్రామపంచాయియతీ కొత్తతండా గ్రామంలో సిపిఐపార్టీకి చెందిన వార్డుసభ్యురాలు ధరావత్ ప్రమీలతో పాటు పలు కుటుంబాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలోకి చేరినవారిని ఆయన ఎర్రజెండాలను కప్పి పార్టీలకు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మద్దివంచ గ్రామపంచాయితీ మాజీసర్పంచ్ కుషిని బాబురావు, నాయకులు గౌని భద్రయ్య, గౌని మల్లేషం, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## యూనివర్సిటీలపై సంఘ్‌పరివార్ కుట్రలను తిప్పికొడుదాం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :



యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యుజీసీ నూతన మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. యుజీసీ నూతన మార్గదర్శకాలను వ్యతిరేకిస్తూ కేయూ ఫస్ట్ గేట్ ముందు మోడీదిష్టి బొమ్మను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంతోష్, యూనివర్సిటీలలో సంఘ్ పరివార్ శక్తులను చొప్పించడానికే ఈ మార్గదర్శకాలను అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వున్న వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాలని సూచించారు. విద్యారంగానికి సంబంధించిన వారినే వీసీ లుగా నియమించాలని లేదంటే విద్య మరింతగా వ్యాపార వస్తువుగా మారి, పేదలకు అందనంత ఖరీదుగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, కసర బోయిన రవితేజ, శ్రీపతి వినయ్ కేయూ నాయకులు బి వినయ్, సాయి, రాజ్‌కుమార్ నవీన్, అనిల్, సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో ఘనంగా ఖేలో భారత్ క్రీడత్సోవం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :

దేశంలో యువత రోజు రోజుకు మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు బానిసై ఎంతోమంది విద్యార్థులు తమప్రాణాలను కోల్పోతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు ఆందోళన వ్యక్తం చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో(ఏబీవీపీ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి ఖేలో భారత్ క్రీడోత్సవంలో భాగంగా ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోని యువత, విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. యువత డ్రగ్స్‌తోపాటు సెల్‌ఫోన్‌ల వాడకాన్ని మానేసి ప్రపంచంలో వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని మానవ వనరులుగా ఎదిగి 2040 వరకు వికసిత భారత్ ను నిర్మించాలని పిలుపునిచ్చారు. కేయూ ఇంచార్జి నిమ్మలరాజేష్, సాయికుమార్ గట్టు ప్రశాంత్ అంబాల కిరణ్, చెట్ల సతీష్, పూజవలేంద్ర, సాయిశ్రీ, శివప్రసాద్, అభితో పాటు పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




## న్యాయం చేయండి

### ఆతదుపరి యూనివర్సిటీ రిక్రూట్మెంట్ చేపట్టండి..

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :



కేయూ కాంట్రాక్ట్ అధ్యాపక కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో కేయూ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు మాట్లాడుతూ హైదరాబాద్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని 12యూనివర్సిటీలను బలోపేతం చేయడంకోసం త్వరలో యూనివర్సిటీలలో ఖాళీగాఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తామని మాట్లాడడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ గత కొన్నేళ్లుగా యూనివర్సిటీలను నమ్ముకుని అన్ని రకాల విద్యార్హతలు కలిగిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు తక్షణమే పేస్కేల్స్ ను అమలు చేస్తూ క్రమబద్ధీకరణ చేసిన తర్వాతనే యూనివర్సిటీలలో పోస్టులను భర్తీ చేయాలని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకసంఘం కోఆర్డినేషన్ కమిటీ నేతలు అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపక నేతలు మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం యూనివర్సిటీ లను నిర్వీర్యం చేసిందని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు తగినన్యాయం చేయలేకపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో యూనివర్సిటీలో కీలకంగా పని చేశాయని కావున యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించడం మూలంగావారి కుటుంబాలలో వెలుగు నింపిన వారవుతారని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డా.సాదు రాజేష్, డా. బి.సతీష్, డా.సూర్యనారాయణ, డా.వెంకట గోపీనాథ్, రంజిత్, డా. తూర్పాటి వెంకటేష్, డా. వీణ, సాహితీ, స్వప్న, దీప్తి, వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే తరగతుల దరఖాస్తు గడువుపొడగింపు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) అధ్వర్యంలో నిర్వహించబోవు స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్" తరగతుల దరఖాస్తు గడవు ని ఫిబ్రవరి 1 వరకు పొడిగిస్తూ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సెమిస్టర్ పరీక్షల దృష్ట్యా ఈ గడువు పొడిగిస్తున్న ఆమె తెలిపారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ లేదా కాంపస్‌లోని ఇంగ్లీష్ విభాగంలోని సెల్ట్ కార్యాలయంలో సంప్రదించవచ్చు అన్నారు.

## నేడు చిల్పూర్ ఆలయం వద్ద దుకాణాలు వేలం

చిల్పూర్, జనవరి 27 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలకేంద్రంలో ఉన్న అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయం నందు ఉన్న దుకాణాలు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు, ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొబ్బరికాయలు, గండదీపం, వడ్ల నూనె సేకరణ, కొబ్బరిముక్కల పోగు, ఆదివారం అంగడి, పశువిక్రయాల చిట్టీలు, దుకాణాలు, పన్నువసూలు, ఆలయభూమి సాగుకు వేలం నిర్వహించడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## వేలగొంతులు లక్ష డప్పుల సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త



వేల గొంతులు లక్షల డప్పుల కళ్ళా నాయకుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా నల్లబెల్లి మేఘం, గంగారపు వినయ్‌లు ఎన్నికయ్యారు. ఫిబ్రవరి 7వ తేదిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణమాదిగ ఆధ్వరనయంలో తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం తలపెట్టిన వేల గొంతులు లక్షల డప్పుల ఛలో హైదరాబాద్ కార్య క్రమం విజయవంతం చేయడం కోసం వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కమిటీల అధ్యక్ష కార్యదర్శుల నియమించడం జరిగిందని అందులో భాగంగా నల్లబెల్లి మండల అధ్యక్షుడు ఉద్యమ కళాకారులు నల్లబెల్లి మేఘంను అధ్యక్షులుగా గంగాపురం వినయ్‌లను కార్యదర్శిగా నర్సంపేట డివిజన్ అధ్యక్షులుగా అబ్బరాసి యాకయ్యనియమించడం జరిగింది.

## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

బచ్చన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త :

2004నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్తపెన్షన్ విధానానికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం పేరు మార్చి యూపిఎస్ పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చింది. మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా యూపిఎస్ విధానాన్ని అమలు చేయబోతున్న తరుణంలో సిపిఎస్ నుండి యూపిఎస్ పెన్షన్ విధానం కాకుండా నేరుగా పాత పెన్షన్ ఓపిఎస్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ అమలు పరచాలని డిమాండ్ చేస్తూ సోమవారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దారు ఫణికుమార్‌కు మెమోరాండం అందజేశారు. ఈసందర్భగా జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి నూకలఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో హామీఇచ్చిన మాదిరిగా సిపిఎస్ విదానాన్ని రద్దుచేస్తూ ఓపిఎస్ అంటే పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలని తెలియజేశారు. మండలశాఖ అధ్యక్షులు ఆర్.అనిల్ ప్రధాన కార్యదర్శి ఈ. సంతోష్‌కుమార్ జిల్లా బాధ్యులు తుమ్మసారయ్య, మండలకార్యదర్శి నరేంద్రచారి, జైపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సిహెచ్‌సిని సందర్శించిన డిసిహెచ్‌ఓ

*గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త*

గూడూరు సిహెచ్‌సిని మహబూబాబాద్ డిసిహెచ్ఓ డాక్టర్ వెంకట్రాములు సోమవారం సందర్శించారు. మూడు రోజుల క్రితం సిహెచ్‌సిలో ఓ వైద్యురాలు, నర్స్‌ల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో



ఆయన ఆసుపత్రిని సందర్శించి సంఘటన గురించి విచారణ జరిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరిని విచారించారు. అదేవిధంగా వైద్యాధికారులు సమయ పాలన పాటించడంలేదని వచ్చిన ఆరోపణలపై కూడా ఆయన ఆరా తీసారు. ఈనెల 25 సాయంత్రం ఆసుపత్రి వైద్యాధికారిణి సునీత, డ్యూటీ నర్స్ సరళల మధ్య పేషంట్లకు ట్రీట్‌మెంట్ అందించే విషయంలో ఇన్ పేషంట్ వార్డులో తలెత్తిన వాగ్వివాదం ముదిరి పరస్పరం చేయి చేసుకునే దాకా వెళ్లింది. దీనిపై అందిన ఫిర్యాదు, ఆసుపత్రి సూపరిండెంట్ నివేదికల నేపథ్యంలో డిసిహెచ్ఓ సోమవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటనకు బాధ్యులైన వైద్యాధికారి, నర్స్‌లను విచారించడం జరిగిందని, ఆ సమయంలో ఆసుపత్రిలో ఉన్న సిబ్బందితో కూడా మాట్లాడి జరిగిన సంఘటనపై వివరాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విచారణ సందర్భంగా ఆ ఇద్దరికి చార్జిమెమోలు జారీ చేసినట్లు తెలిపారు. వారి నుండి సంజాయిషి లేఖలు అందిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. ఈ విచారణలో ఆయన వెంట ఆసుపత్రి ఇంచార్జి సూపరిండెంట్ డాక్టర్ రాజ్‌కుమార్, మరో వైద్యాధికారి పాల్గొన్నారు

## భీమునిపాదం చెరువు పరిశీలన

*గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలో ఉన్న భీమునిపాదం చెరువును ఐబి ఇఇ సమ్మిరెడ్డి, డిఇ ఉపేందర్‌లు సోమవారం



పరిశీలించారు. సుమారు నాలుగు వందల ఎకరాల ఆయకట్టు కలిగిన భీమునిపాదం చెరువుకు చెందిన తూములు, మత్తడికి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని, లీకేజీల కారణంగా చెరువు నీరు వృధాగా పోయే అవకాశం ఉందని రైతులు తమ దృష్టికి తెచ్చిన నేపథ్యంలో సోమవారం చెరువును పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా చెరువు తూము, మత్తడిని పరిశీలించినట్లు తెలిపారు. వారి వెంట ఎఇ శ్రీదేవి, డబ్ల్యుఇ మహమూద్ పాల్గొన్నారు.

## తపస్ క్యాలండర్ ఆవిష్కరణ

*కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలరండర్లను సోమవారం కేసముద్రం మండలంలో ఆవిష్కరించారు. ఈమేరకు మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ మాట్లాడుతూ జాతీయవాదులందరూ తమ సంఘానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సోమనర్స య్యచారి, వోమ సంతోష్, రాజు, ప్రిన్సిపాల్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానమే కావాలి

*గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని పిఆర్టీయుటిఎస్ మండలశాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు సంఘం అధ్యక్షుడు సోనబోయిన రవిచంద్ర, కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు సోమవారం స్థానిక తహసిల్దార్ స్వేతకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించిన కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచలప్రదేశ్‌లలో, అదేవిధంగా ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్‌లో కూడా పాత పెన్షన్ విధానాన్నే పునరుద్దరించారని, అదేవిధంగా తెలంగాణా రాష్ట్రంలో కూడా అమలు చేయాలని అన్నారు. కేంద్రం అమలు చేస్తున్న యుపిఎస్ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలో అమలు చేయవద్దని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కమలాకర్‌రెడ్డి, రమేష్, అనిత, మనోహర్, శ్రీధర్, వెంకటయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

## గూడూరు-కేసముద్రం బస్సు ప్రారంభం

*గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త*

మళ్లీ కొన్నేళ్ల తర్వాత గూడూరు-కేసముద్రం మార్గంలో ఆర్టీసీ బస్సు పరుగులు తీస్తున్నది. ఈమేరకు మహబూబాబాద్ డిపో మేనేజర్ శివప్రసాద్ సోమవారం ఈ బస్సు సర్వీసును ప్రారంభించారు. మహబూబాబాద్ నుండి కేసముద్రం, గూడూరు మీదుగా నర్సంపేట వరకు పల్లె బస్సును ప్రారంభించినట్లు డిఎం తెలిపారు. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 7.20 గంటలకు మహబూబాబాద్‌లో బయలుదేరి కేసముద్రంకు 8 గంటలకు చేరుకుంటుందని, అక్కడి నుండి మళ్లీ 8.20 గంటలకు బస్సు బయలు దేరి ఉప్పరపల్లి, తీగలవేణి మార్గంలో గూడూరుకు 8.45 గంటలకు చేరుకుంటుందని అక్కడి నుండి నర్సంపేటకు 9.20 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి ఇదే సర్వీసు సాయంత్రం 4.45 గంటలకు నర్సంపేట నుండి బయలు దేరి గూడూరు, కేసముద్రంల మీదుగా మహబూబాబాద్ చేరుకుంటుందని డిఎం తెలిపారు. ఈ బస్సు సర్వీసును కేసముద్రం, గూడూరు మండలాల ప్రజలు వినియోగించుకోవాలని, ఆర్టీసిని ఆదరించి ఆర్టీసి బస్సులలోనే ప్రయాణించాలని ఆయన కోరారు. కాగా నూతనంగా ప్రారంభమైన బస్ సర్వీస్‌కు గూడూరు బస్టాండులో సోమవారం సాయంత్రం పలువురు స్వాగతం పలికారు.

## గ్రామస్తుల మన్ననలు అందుకున్న ఉపాధ్యాయుడు

*కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త*

అంకితభావంతో తన విధి నిర్వహణను కొనసాగించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గ్రామస్తుల మన్ననలు అందుకున్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జరిగింది. ఆ గ్రామ జెడ్పీహైస్కూల్‌లో తెలుగు భాషా ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బోళ్ల దురేష్ తాను పాఠశాలలో బాధ్యతలు చేపట్టిన సమయంలో అతి తక్కువగా ఉన్న విద్యార్థుల సంఖ్యను తనదైన శైలిలో వ్యవహరించి పెంచగలిగాడు. తోటి ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలనందరిని బడిలో చేర్పించే విధంగా వారి తల్లిదండ్రులను ఒప్పించి వారిని పాఠశాలకు రప్పించాడు. తాను వచ్చేనాటికి 25 మంది విద్యార్థులతో మాత్రమే ఉన్న పాఠశాలలో ఇప్పుడు ఆ సంఖ్య 60కి చేరింది. ఇందుకు ప్రధాన కారకుడైన తెలుగు ఉపాధ్యాయుడు దురేష్‌ను గ్రామస్తులు అభినందిస్తూ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు సోమవారం గ్రామానికి చెందిన పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు పాఠశాలలో సమావేశమై ఉపాధ్యాయుడు దురేష్‌ను శాలువాతో సత్కరించారు. మిగతా పాఠశాలల ఉపాధ్యాయులు కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని పని చేయాలని కోరారు.






## మంత్రి సీతక్క చొరవతో దుప్పట్లు పంపిణిచేసిన గంగారం ఎస్సై రవికుమార్

*గంగారం జనవరి27ప్రభాతవార్త*

గంగారం మండలంలోని పలు గ్రామాలలో 600 దుప్పట్లను తెలంగాణ



రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చొరవతో గిరిజన ప్రజలకు చలికాలం తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటారని గ్రామాలలో వృద్దులకు ఎస్ ఐ రవికుమార్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు,ఆధ్వర్యంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,మండల ప్రధాన కార్యదర్శి రాధారావు కొమురయ్య, మండలం మహిళా అధ్యక్షురాలు ఈసం నరసక్క, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్, బాలు నాయక్,గిరగాని ప్రవీణ్, జున్ను అశోక్, అక్క పెల్లి సాంబయ్య, రాహుల్ ,రామస్వామి, రామారావు, సేవాలాల్ మరియు పోలీస్ బృందం పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం

*కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త*

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యం కొరకు స్వీయ ప్రయత్నంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మధ్యాహ్నభోజన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్ సోమవారం



ప్రారంభించారు. కళాశాల అధ్యాపకులతో పాటు పలువురు దాతల సహకారంతో 30 రోజుల పాటు కళాశాల విద్యార్థులకు ఈ మధ్యాహ్న భోజనం అందించనున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన కార్యాచరణను ఈ నెల రోజుల పాటు కొనసాగించే చర్యల్లో భాగంగానే మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుండి కళాశాలకు వచ్చే విద్యార్థులకు ఇది మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ రైస్ ఇండస్ట్రీస్ అధినేతతో పాటు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## సమాజంలో అందరూ సమానమే -ఎస్ఐ గుగులోత్ శ్రీదేవి

*తరిగొప్పుల, జనవరి 27 ప్రభాతవార్త :*

మహిళలు, పురుషులు అనే తేడాలేకుండా చట్టం ముందు ప్రతీఒక్కరూ సమానమే అని తరిగొప్పుల ఎస్ఐ గుగులోతు శ్రీదేవి అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయ మండలి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మహిళలు,పురుషులు అనే బేధం లేకుండా భారతదేశంలో ప్రతి ఒక్కరికి సమానమైన న్యాయం జరుగుతుందని, సమాజంలో బడుగు బలహీన వర్గాలు కాకుండా కులవివక్ష లింగవివక్ష లేకుండా ప్రతీఒక్కరికి సామాజికంగా సమానమైన న్యాయం జరుగుతుందని, ప్రతీఒక్కరూ తమతమ హక్కులను ఎవరిపై ఆధారపడకుండా గౌరవప్రదంగా తమహక్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఎవరికైనా అన్యాయం జరిగితే వారి కోసమే మానవహక్కుల న్యాయమండలి వారిపక్షాన నిలిచి పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షుడు చెరుకు రమేష్, మండల అధ్యక్షుడు నామ్ రాజశేఖర్, జూంలాల్, శ్రీనివాస్, మైలారం పద్మావతి, సుజాత, ప్రభాకర్, విజయ, చరణ్, గణేష్, సుమతి, మల్లికార్జున్, మల్లేష్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాబోధనలో మనసంస్కృతి సాంప్రదాయాలు ఉండాలి



శ్రీశ్రీశ్రీ త్రీదండి చిన్నజీయర్ స్వామి

**జనగామ టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :**

భారతదేశానికి స్వాతంత్రంవచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినప్పటికీ మనసంస్కృతి సాంప్రదాయాలు బోధించే విద్యావిధానం లేకపోవడం విచారకరమని ఇప్పటికైనా ఆలోటును భర్తీచేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకం కావాలని శ్రీశ్రీశ్రీ త్రీదండి చిన్నజీయర్‌స్వామి అన్నారు. ఆదివారం జనగామ బాణాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన "ఆచార్య వరివస్య" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమ నిర్వాహకులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, యాదాద్రి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి తండ్రి కీ.శే.గోవిందాచార్య, పంచాంగ గణితం నేర్పిన గురువు త్రిపురారి రామకృష్ణ సిద్ధాంతి స్మృత్యర్థం ఆచార్య వరివస్య ఏర్పాటు చేసి పలువురు ఆచార్యులను సన్మానించారు. ఈ వేడుకలో పాల్గొన్న చిన్నజీయర్‌స్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక రంగంలో కృష్ణమాచారి సిద్ధాంతి చేస్తున్న సేవలను గుర్తు చేస్తూ అభినందించారు. పెద్దలను స్మరిస్తూ, పెద్దలు సహచరులను సత్కరించి వారిని ప్రోత్సహించడం ప్రశంసనీయం అన్నారు. తొలుత శ్రీ వరహస్వామికి స్వర్ణ కిరీటదారణ చేసి ఈ సందర్భంగా ప్రచురించిన కాలవివేకం పుస్తకాన్నీ చిన్నజీయర్‌స్వామి ఆవిష్కరించారు.

**భగవంతుని సేవ ఆచార్యుల స్మరణ..:**

సిద్ధాంతి సభాధ్యక్షుడు సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి మాట్లాడుతూ ఆచార్య వరివస్య కార్యక్రమంవల్ల జీయర్‌స్వామి రాకతో వరాహస్వామికి స్వర్ణ కిరీటం సమర్పణ అలాగే తనకు జన్మనిచ్చిన గోవిందాచార్యులు, పంచాంగ గణితం నేర్పిన గురువు త్రిపురారి రామకృష్ణ సిద్ధాంతి శత జయంత్యుత్సవాలతో వారిని స్మరిస్తూ పలువురు పండిత ప్రముఖులను సన్మానించే భాగ్యం లభించిందన్నారు. ఆచార్యులు ఆకెళ్ళ జయకృష్ణ సిద్ధాంతి, ఉన్నవ శ్రీనివాసాదిత్య, ఫణివరకుమార్, బట్టర్ సుందర ప్రహ్లాదచారి, తి.న.చ. తిరువెంగలాచారి, నరసింహరామ సిద్ధాంతి, గౌరీబట్ల సీతారామ సిద్ధాంతి, బ్రహ్మాబట్ల శ్రీనాథ్ సిద్ధాంతిలను సన్మానించారు. ఆచార్య వరివస్యలో పాల్గొన్న పలువురు సిద్ధాంతులు, ఆచార్యులను సన్మానించిన ఈవేడుకలో యాదాద్రి దేవస్థానం ప్రధానార్చకులు గౌరీబట్ల సత్యనారాయణ శాస్త్రి, సన్నిధానం పత్రిక సంపాదకులు శ్రీనివాసాచార్య, సిద్దిపేట సిద్ధాంతి గౌరిబట్ల సుబ్రహ్మణ్య శర్మ, ఓరుగంటి మనోహరాశర్మ సిద్ధాంతి, యోగేశ్వర సిద్ధాంతి, అమరవాది లక్ష్మణాచార్యులు, మరింగంటి రాఘవాచార్యులు, త్రిపురారి ప్రసాద్ శర్మ పద్మ దంపతులు, గోడవర్తి సంపత్కుమార అప్పలాచార్యులు పాల్వంచ, పి.టి.జి.ఎస్. కిశోరకుమారాచార్యులు, ఓరుగంటి మనోహరాశర్మ, ఎం.సింగరాచార్య తదితరులు సత్కారం పొందిన వారిలో ఉన్నారు. ఈవేడుకలో పుర ప్రముఖులు దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షుడు ఫజ్జూరి కృష్ణమూర్తి, సమన్వయ కర్త కే.మహేందర్‌రెడ్డి, వికాస తరంగిణి అధ్యక్షుడు కొత్తూరువాసు, ఫజ్జూరి గోపయ్య, జయహరి, లక్ష్మీనరేందర్, కన్న పరశురాములు, గౌరిగే ఐలయ్య, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలి..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 14 మంది బాధితులతో ఎస్పి మాట్లాడి, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. బాధితుల సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకొవాలని సంబధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని, బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ పొందుపరచాలని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు.

# జిల్లా, మండలస్థాయి అధికారులతో సమీక్ష

**సంక్షేమపథకాల అర్జీలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేయాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలోని అన్ని పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రజావాణి అనంతరం జిల్లా, మండలస్థాయి అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) కొరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన, డేటా ఆన్లైన్ నమోదు, గ్రామ/వార్డు సభలనిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి, విజయవంతం చేసిన జిల్లా, మండలస్థాయి అధికారులందరికీ అభినందనలు తెలియజేశారు.అలాగే వచ్చే ప్రజావాణి నుంచి ఈ నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి నాలుగు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా రేషన్ కార్డుల ధ్రువీకరణ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల ధ్రువీకరణ ఫిర్యాదులకు గృహ నిర్మాణ శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను నిర్వహించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో జాబ్ కార్డు సమస్యల అర్జీలకోసం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని, అలాగే వివిధ విభాగాల పింఛన్ సమస్యలపై ప్రత్యేక రిజిస్టర్‌ను నిర్వహించాలని, రైతుభరోసా, రైతు రుణమాఫీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక జిల్లా వ్యవసాయ శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్‌ను నిర్వహించాలని తెలిపారు. ఈనాలుగు సంక్షేమపథకాల ప్రజావాణి ప్రత్యేక కౌంటర్‌లకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, వాటిలో నిర్వహించే రిజిస్టర్‌లలో పేరు, ఫోన్‌నంబర్, చిరునామా తదితర ప్రతి వివరాలను నిశితంగా నమోదు చేయాలని సూచించారు. మండల స్థాయిలోని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా ఈ ప్రత్యేక కౌంటర్ ల ఏర్పాటుకు కృషి చేయాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.అదే విధంగా గురుకులాల్లో 5వ తరగతి నుంచి 9వ తరగతి ప్రవేశాలకు గాను 60వేల సీట్లకు ఫిబ్రవరి 23న ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు సందర్శించి, పర్యవేక్షించాలని, ఆహార నాణ్యత ప్రమాణాలు, పాఠశాలల మౌలిక సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తోన్న ప్రత్యేక తరగతులు, వారి ఆచరణాత్మక, వ్యవహారిక విద్య, తదితర అంశాలను తనిఖీ చేయాలని వెల్లడించారు.సమీక్ష సమావేశంలో జనగామ, ఘనపూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, జనగామ, ఘనపూర్ ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**నాలుగు పథకాల విజయవంతంగా అమలకు అధికారుల కృషి ప్రశంసనీయం.**

**గ్రామసభల నిర్వహణలో ప్రజల సహకారం పై హర్షం వ్యక్తం.**

**శ్రీ మేడారం సమక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా ప్రభాత వార్త :**



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08 గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 02 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను అభినందనియమన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి ఉద్యోగి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు.ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని అభినందనందించిన కలెక్టర్



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మరియు నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి అధికారుల కృషి మరియు ప్రతిష్టాత్మక పనితీరును కలెక్టర్ ప్రశంసించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు పట్ల హర్షం

*పరకాల జనవరి 27( ప్రభాత వార్త )*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వరించడం పట్ల ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏ కు శంకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఏపీ తెలంగాణలో ఆయన చేసిన



సామాజిక సేవలకు అత్యంత ప్రతిష్టాత్మకమైన పురస్కారం లభించిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో అవమానాలను తట్టుకొని వర్గీకరణ కోసం బాటలు వేసిన మంద కృష్ణ మాదిగ కృషి పట్టుదలకుఅవార్డు వరించిందని తెలిపారు. మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి మాదిగలకు ఉపకులాల హక్కులకై ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమనాయకుడు ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు అన్ని వర్గాల ప్రజలకు దక్కాలని మందకృష్ణ పోరాటాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ, 108 సేవలను అందించడానికి మందకృష్ణ మాదిగనే కారణమని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి శాసనసభలో తెలిపారని గుర్తు చేశారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి మందకృష్ణ మాదిగ ఎంతో కృషి చేశారన్నారు. ఆరోగ్యశ్రీ వికలాంగుల పెన్షన్ పోరాడి సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందని శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు వైస్ చైర్మన్ కి పితృవియోగం

### నిన్న చైర్మన్ సోదరుడి మృతి

### పదవి విరమణ అటు... విషాదం ఇటు !

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల పురపాలక సంఘం పాలకవర్గం పదవి విరమణ చేసిన నాటి నుంచి ఇద్దరు కౌన్సిలర్ ల ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి. సోమవారం పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. అలాగే ఆదివారం పురపాలక సంఘం చైర్మన్ సోదా అనిత భర్త సోదరుడు సోదా రాందాత్ మృతి చెందడం అనిత భర్త సోదా రామకృష్ణ ఇంట విషాదం అనుభవిస్తున్న క్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మృతితో ఇంటిల్లిపాది కన్నీటి పర్యంతమవుతున్నారు. మరణ వార్త విన్న వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు భారీగా తరలివచ్చి నివాళులు అర్పించడం గమనార్హం. ఒకవైపు పదవి కాల పరిమితి ముగిసిపోయి బాధ తప్త హృదయాలతో ఆ ఇళ్లలో తమ రక్తసంబంధీకులు తనువు చాలించడంతో విషాదం రెట్టింపు అయ్యింది. పదవి కాలం ముగిసిన కౌన్సిలర్ లందరూ వాటిని రద్దు చేసుకొని అంతక్రియల్లో పాల్గొనడం గమనార్హం. ఏది ఏమైనా ఇది మాజీ కౌన్సిలర్ లకు మాయని గాయంగా పలువురు అభివర్ణిస్తున్నారు. పలువురి పరామర్శ.... మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పట్టణంలోని టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం, పసుల రమేష్, శనిగరపు నవీన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కోదాడ శ్రీనివాస్, దార్న వేణుగోపాల్, బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహిత్ జయంత్ లాల్,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి పరకాల పిఏసిఎస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి,బిజెపి నాయకులు కుక్కల విజయ్ కుమార్ , దగ్గు విజేందర్ రావు, సిరంగి సతీష్ కుమార్, మార్త రాజభద్రయ్య , బూత్ అధ్యక్షులు దామ సతీష్.ముత్యాల దేవేందర్,తదితరులు నివాళులర్పించారు.



# దున్నపోతుకి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నేతలు.

*శాయంపేట,జనవరి27, ప్రభాతవార్త:*

సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని శాయంపేట మండల బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని విమర్శించారు. శాయంపేట మండల కేంద్రంలో సోమవారం దున్నపోతుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాక్షసపాలన నడుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రకటించిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిన ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ నాయకుల కాలం చెల్లిపోయిందని విమర్శించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఇలాంటి గొప్ప దినాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ ని స్మరించుకోకపోవడంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సిగ్గుచేటని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చక, కాలయాపన చేస్తుందని, ప్రజలు గమనిస్తున్నారని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇల్లు ఈ నాలుగు పథకాలు బోగస్ అని కేవలం స్థానిక ఎలక్షన్లలో సింపతి కోసమేనని అన్నారు. కాలయాపన చేయకుండా, ప్రజలకి సంక్షేమ పథకాలు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల యూత్ అధ్యక్షుడు మారపల్లి మోహన్, మైలారం మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, బిఆర్ఎస్ పార్టీ మైలారం అధ్యక్షుడు చల్లా శ్రీనివాసరెడ్డి. పత్తిపాక గ్రామశాఖ అధ్యక్షుల పసుల ప్రవీణ్, బిఆర్ఎస్ మండల నాయకులు మైలారం మాజీ సర్పంచ్ మసికె సదయ్య, ఎండి రాజ మహ్మద్, నమిత బాజీ అశోక్, అరికిల్ల వెంకట్, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు

# బీసీల రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి.

*శాయంపేట, జనవరి 27, ప్రభాతవార్త:*

బీసీల రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ జిల్లా ఇంచార్జ్ గోవిందుల జనార్ధన్ లు కోరారు. దాసు సురేష్ బీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు బీసీ రాజ్యాధికార వ్యవస్థాపక రాష్ట్ర నాయకుడు దామెరకొండ కొమురయ్య ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలోని ఎస్ వి కేకే ఫంక్షన్ హాల్ లో బీసీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి అనుమకొండ జిల్లా ఇన్చార్జి గోవిందుల జనార్దన్ పాల్గొని బీసీ రాజాధికార సమితి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఉప్పు నరసయ్య ఉపాధ్యక్షులు కూల శ్రీను, మాడిశెట్టి చిరంజీవి మండల ప్రధాన కార్యదర్శి అడప ప్రభాకర్ అధికార ప్రతినిధి నూనె శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులుగా చేరాల రాకేష్ లను ఎన్నుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీ జనాభా 130 కులాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీ కులాలకు బీసీ విద్యార్థుల,నిరుద్యోగుల పొట్ట కొట్టి అన్యాయం చేస్తున్నారని తక్షణమే ఈడబ్ల్యూఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 2 తేదీన వరంగల్ లో జరిగే ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించే బిసి గర్జనను విజయవంతం చేయాలన్నారు.బీసీ కులాలు ఏకమై బీసీ రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలన్నారు. బీసీ రాజ్యాధికార లక్షయమే బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తున్నామని రాబోయే రోజుల్లో బీసీ రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు తెలిపారు.బీసీల ఓటు బీసీ పార్టీకే వేసుకుని రాజ్యాధికారం సాధించుకోవాలని చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



# రాజా రామ్మోహన్ రెడ్డి గారి జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

### ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 27*

రాయపర్తి మండల కేంద్రంలోని కొండాపురం గ్రామంలో రాజా రామ్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గార్ల యొక్క ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండాపురం గ్రామంలో



మహిళలకు పురుషులకు పేదలకు వృద్ధులకు వివిధ రకాల అనారోగ్య సమస్యలకు తెలుసుకొని టెస్టులు చేసి ప్రముఖ గుండె వైద్యుడు అయిన హనుమాన్ల రాజేందర్ రెడ్డి ప్రతి ఒక్కరిని స్టెతస్కోప్ తో పరీక్షించి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని ఎలా ఉండాలో సూచనలు చేసినారు డాక్టర్ గారు ప్రతి ఒక్కరికి హ్యాపీ హ్యాపీ సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాలకుర్తి కాన్సెన్సీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ట్రస్టు వారసుడు అయినా రాజా రామ్మోహన్ రెడ్డి, బండలు పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డైరీ ని ఆవిష్కరించిన డిఎం

*పరకాల జనవరి 27 (ప్రభాత వార్త )*

తెలంగాణ ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల 2025 డైరీని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ ఆవిష్కరించారు. సోమవారం ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల డిపో అధ్యక్షుడు మరాటి కుమారస్వామి, ప్రధాన



కార్యదర్శి రషీద్ ఆధ్వర్యంలో డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బాపురావు, సభ్యులు రాజేష్, రమేష్, రవి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలి కులస్తులు

*శాయంపేట, జనవరి 27, ప్రభాతవార్త:*

మండలంలోని పత్తిపాక గ్రామంలో పద్మశాలి భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానాని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.భూపాలపల్లి ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీసులో గండ్ర సత్యనారాయణరావును పత్తిపాక పద్మశాలి కులస్తులు కలిసి శాలువాతో సత్కరించి అనంతరం ఎంఎల్ఏ కు కులసంఘం భవనం గురించి వివరించి అదనంగా మరిన్ని నిధులు కావాలని పద్మశాలి కులస్తులు కోరగా కేటాయిస్తునట్లు స్పష్టం చేయగా ఎంఎల్ఏ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు ఒకచోట కూర్చొని వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ భవనం తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాశం,చేనేత సహకార సంఘం అధ్యక్షులు గుర్రం రమేష్, కులస్తులు కందగట్ల సూర్యనారాయణ,గుర్రం కుమారస్వామి,కందగట్ల తిరుపతి, బంక ప్రవీణ్,కందగట్ల నవీన్,రాజమొగిలి,బంక భిక్షపతి,కందగ ట్లశ్రీధర్, చంద్రప్రకష్, శివరాజు,వెంకటేష్, చిమ్మని శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



## రైల్వే జీఎం ను కలిసిన వరంగల్ ఎమ్మెల్యేలు,ఎంపీ

**కాజీపేట బస్ స్టాండ్ ఏర్పాటు,కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసిన వరంగల్ ఎమ్మెల్యేలు ఎంపీ ఎమ్మెల్సీ**

*జనవరి 27, (ప్రభాతవార్త బాలసముద్రం :*

హైదరాబాద్ సికింద్రాబాద్ రైల్వే భవన్ లో సోమవారం సౌత్ సెంట్రల్



రైల్వే జోన్ జీఎం అరుణ్ కుమార్ జైన్ ,డిబిలీ ఉదయ్ నాథ్ కోట్ల ని వరంగల్ ఎమ్మెల్యేలు ఎంపీ ఎమ్మెల్సీలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాజీపేట బస్టాండ్ ఏర్పాటు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జీఎం ను కలిసిన వారిలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులు ఉన్నారు.

## ఉత్తమ రెజ్లింగ్ కోచ్‌గా కందికొండ రాజు

*దుగ్గొండి, జనవరి 27, (ప్రభాతవార్త*

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన కందికొండ రాజు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ రెజ్లింగ్ కోచ్‌గా కందికొండ రాజుకు ఉత్తమ ఉద్యోగిగా జిల్లా



కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అవార్డు, ప్రశంస పత్రాన్ని అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండ జిల్లా నుండి రెజ్లింగ్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా శిక్షణ నిర్వహించడంతో పాటు సీఎం కప్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో జిల్లా రెజ్లర్లు ఎక్కువ పథకాలు సాధించేలా శిక్షణ ఇచ్చారన్నారు. ఈ అవార్డు అందుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లా క్రీడల అధికారి గుగులోతు అశోక్‌కుమార్ ప్రోత్సాహంతో అవార్డు అందుకున్నారన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎ అజీజ్‌ఖాన్, ప్రధానకార్యదర్శి మహ్మద్ ఖరీమ్, వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శానబోయిన రాజ్‌కుమార్, సుధాకర్, రెజ్లింగ్ కోచ్‌లు ఎం.జయపాల్, దేవేందర్, మహేష్, శ్రీనివాస్, సంతోష్‌లు అభినందించారు.

## పంచాయతీ కార్యదర్శి నాగేశ్వర్‌రావుకి సన్మానం

*నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త*

నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.నాగేశ్వరరావుకి తను అందించిన సేవలకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు వచ్చినందుకు లక్నెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు అందరు కలిసి శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు అయిలోని అశోక్, పార్టీ నాయకులు ఇట్టబోయిన వెంకటయ్య, కత్తి రాజు, లక్నెపల్లి విఠ పిండి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆశలకు రెండు రోజుల శిక్షణ

*నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త*

ఐటిసి ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా సహకారంతో ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు నర్సంపేట



ఎంపిడివో కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీడీఎంహెచ్‌వో ప్రకాష్ మాట్లాడుతూ ఆడియోస్ లోపం వల్ల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కౌమార బాలబాలికలు అనేక రుగ్మతలు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ మన పెరటి తోటతో సీజనల్‌గా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తినాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.దయాకర్ పాల్గొని ఆశాకార్యకర్తలకు అయోడిన్ ఉప్పు లోపం వల్ల థైరాయిడ్ గాయిటర్ లాంటి వ్యాధులు వస్తాయని కావున గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఆశా తాను ఆరోగ్యంగా ఉంటూ కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలని కోరారు. బాలింత, గర్భిణీలు, కౌమార బాలికలు అయోడిన్ లోపాన్ని నివారించుకొని ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో నర్సంపేట డీఎంహెచ్‌వో ఐ.ప్రకాష్, ఎంపిడివో ఏ.శ్రీనివాసరావు, సీహెచ్ రాజేందర్, హెచ్.జయరాజ్, ఏ.వసంత, ఎస్.సరోజ, జి.నవీన్‌చంద్ర పాల్గొన్నారు.

## వీవోఏలకు కనీస వేతనం ఇవ్వాలి

*నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఉపయోగపడుతున్న వీవోఏలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని వీవోఏల(బీఆర్‌టియు అనుబంధ) సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మారపల్లి మాధవి ప్రభుత్వాన్ని కోరారు.



సోమవారం వివోఏల వరంగల్ జిల్లా కమిటీ సమావేశం గ్రీన్ రిసార్ట్‌లో జిల్లా అధ్యక్షుడు పొలదాసరి దాసరి రమేష్ అధ్యక్షతన అన్నారు. ముఖ్యథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షురాలు మారపల్లి మాధవి మాట్లాడుతూ విధి నిర్వాహణలో పని ఒత్తిడికి గురై అనేక మంది వీవోఏలు అనారోగ్య పాలై ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అట్టి కుటుంబం వీధిపాలవుతుందని, ప్రభుత్వం ఆదుకోవడానికి ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని వీవోఏలకి సెర్పు నుండి ఐడీ కార్డులు ఇవ్వాలని యూనిఫార్మ్ పార్మల్‌గా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే డ్రెస్ కోడ్ ఉండేలా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, జిల్లా కార్యదర్శి కరుణ, జిల్లా కోశాధికారి ఏకాంబరం, జిల్లా కమిటీ సభ్యులు యాకస్వామి, రాధిక, రాణి, మహేందర్, శ్రీలత, నిర్మల, స్రవంతి, లక్ష్మణ్, రేణుక పాల్గొన్నారు.

## పశు సంపదను కాపాడుకోవాలి -మార్కెట్ చైర్మన్ పాలాయి

*చెన్నారావుపేట, జనవరి 27, ప్రభాతవార్త*

పశువు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు.



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నర్సంపేట వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా వ్యవసాయ పశు పోషణపై ఆధారపడి ఉంటారన్నారు. పశు పోషణతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. వాటికి వచ్చే వ్యాధులపై ప్రాథమిక దశలోనే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాడి రైతులకు పశువుల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి గుగులోతు రెడ్యా, మార్కెట్ డైరెక్టర్లు కోరె కుమారస్వామి, చీర అశోక్, పశు వైద్యాధికారి మాంజిలాల్, మొగిళి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్‌ఐ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఉప్పరపల్లి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు

*చెన్నారావుపేట, జనవరి 27, ప్రభాతవార్త*

ఎస్‌జిఎఫ్‌ఐ రాష్ట్ర స్థాయి అండర్ 14 విభాగంలో సాఫ్ట్‌బాల్ పోటీలకు చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థి బండారి రిషి, ఎనిమిదవ తరగతి విద్యార్థి అలువాల రిషిత ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం తేజావత్ జయ తెలిపారు. రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 29, 30, 31 తేదిలలో మెదక్‌లో జరుగుతాయని ఉప్పరపల్లి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమంగా రాణించిన విద్యార్థులు రిషి, రిషిత, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నలను హెచ్‌ఎం జయ, ఉపాధ్యాయులు ఎస్.సునీత, రాగి శేఖర్, కే.సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, ఏ.ఉదయ్‌కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిళి, జి.సుందర్, కే.మాధవి, వర్రెల్లి సతీష్‌కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.



## యూత్ అధ్యక్షుడికి ఎమ్మెల్యే దొంతి పరామర్శ

*చెన్నారావుపేట, జనవరి 27, ప్రభాతవార్త*

యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్క రాజు తల్లి కమలమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి గ్రామానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కుమారస్వామి, రమేష్‌యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, ఆవుల రాములు, బొంత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

